నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు 12

# బావితరాల కోసం చెరువును కాపాడండి





గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

- రోజురోజుకు విస్తీర్ణం తగ్గుతుందని గ్రామస్తులు ఆవేదన
- దాదాపు 200 ఎకరాలకు పైగా ఆక్రమణ
- చెరువు భూమిని ఆక్రమించుకుంటున్న సమీప రైతులు
- చెరువు సరిహద్దులు చూపించాలని కోరుతున్న గ్రామస్తులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** బావి తరాల వారి కోసమైనా చెంబేడు చెరువుని కాపాడాలని ఆ గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు. ౦ండలంలోని చెంబేడు గ్రామంలో ఉన్న చెరువు సర్వే నెంబర్ 1 లో సుమారు విస్తీర్ణం 830 ఎకరాలు ఉంది. ఈ చెరువు నమ్ముకొని చెంబేడు, అర్లపాడు, చెన్నప్పనాయుడుపేట, నల్లగొల్లా కండ్రిగ, పత్తిపాడు, ఎగవ తాగేలి, నందిమాల గ్రామాలకు చెందిన 5000 వేలకు పైగా రైతు కుంటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. చెరువులో ఉండే నీటిని ఆధారంగా సుమారు 6000 వేల ఎకరాలకు పైగా ప్రతి ఏటా రైతులు వాళ్ళ భూములను సాగు చేసుకుంటు న్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన, ఎవరు అధికారం చేపట్టిన చెంబేడుని మినీ రిజర్వాయర్ చేస్తామని చెప్పిన మాటలు కలగానే మిగిలిపోతున్నాయి. సర్వే నెంబర్ 1 లో దాదాపు 830 ఎకరాల్లో ఈ చెరువు విస్తీర్ణం ఉంది. అయితే సమీపంలో ఉన్న కొంతమంది రైతులు ఆ చెరువు భూమిని 200 ఎకరాలకు పైగా ఆక్రమించుకొని సాగు చేసుకొంటున్నారు.

2లో..



## జిఎస్‌టి 2.0 ద్వారా అన్ని వర్గాలకు లాభాలు

- రవాణాశాఖ ఆధ్వర్యంలో జిఎస్‌టి అవగాహనా ర్యాలీ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిఎస్‌టి శ్లాబులను రెండుకు తగ్గించడం వల్ల అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. దీనివల్ల ఏటా సుమారు రూ.8వేల కోట్ల పన్ను ఆదా అవుతుందని చెప్పారు. సూపర్ జిఎస్‌టి..సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ప్రాంతీయ రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ వాహన ర్యాలీని కలెక్టరేట్ వద్ద గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆర్టీవో కార్యాలయం నుంచి చిత్తూరు పట్టణంలో గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మోటార్ సైకిల్ నుంచి కార్లు, వ్యాన్లు, ట్రాక్టర్ల వరకు అన్ని రకాల వాహనాలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ర్యాలీలో ఫ్ల కార్డులను ప్రదర్శించి, జిఎస్‌టి 2.0పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిఎస్‌టిని నాలుగు నుంచి రెండు శ్లాబులకే

మిగతా 2లో..

నీవా నది పరివాహక ప్రాంతాల

## ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం..



- రూ.175కోట్లతో వంతెనలు, రీటైనింగ్ వాల్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి.
- అండగా ఉంటాం, సమస్యలు పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు హామీ
- నీవానది వరద ప్రాంతాల్లో కలెక్టర్‌తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

వివరాలు 8లో



- విద్యుత్ స్తంభం ఆక్రమించి దుకాణాల ఏర్పాటు


వివరాలు 2లో..



## శ్రీకాళహస్తిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి నిర్వాకం..!

## భయపెడుతున్న సీజనల్ వ్యాధులు

గ్రామాల్లో అస్తవ్యస్థంగా డ్రైనేజీలు



5లో..

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలో తరుచు పడుతున్న వర్షాలు కారణంగా గాలిలో తేమ శాతం పెరగడం వలన బ్యాక్టీరియా, వైరస్లు ముప్పేట దాడి చేస్తున్నాయి. చాలా గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించింది.. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఫలితంగా డెంగ్యూ,టైఫాయిడ్,మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. శాంతిపురం పట్టణంలో పాటు పలు గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి.

## బావి తరాల కోసం చెరువుని కాపాడడండి

మొదటిపేజీ తరువాయి

నీరు ఆ సాగుభూమిలోకి రాకుండా అడ్డుకట్టలు వేసి భారీగా గుంతలు తీశారు. అంతేకాకుండా చెరువులోకి వెళ్లే, చెరువు నుంచి ఇతర పొలాలకు వెళ్లే రహదారులను కబ్జా చేసి సాగుచేసు కుంటున్నారన్నారు. దీంతో రానురాను చెరువు విస్తీర్ణం తగ్గుతోంది. దీనిపై గతంలో రైతులు ఇరిగేషన, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీప రైతులు చెరువు భూమిని సాగు భూమిగా మార్చుకొంటున్నారు. తరతరాలకు సంబంధించిన చెరువును ఆక్రమణ చేసుకుంటేపోతే భవిష్యత తరాలకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని చెంబేడు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కొరత ఏర్పడడంతో చెరువుని నమ్ముకొని బ్రతుకుతున్న 5000 వేల కుంటుంబాలు కూడ తీవ్రంగా భవిష్యత్ లో నష్టపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణకు గురైన భూమితో పాటు మొత్తం 830 ఎకరాల చెరువు విస్తీర్ణంను సర్వే చేసి హద్దులు చూపించాలాని గ్రామస్తులు కోరుతున్నారు.

# జిఎస్‌టి 2.0 ద్వారా అన్ని వర్గాలకు లాభాలు

మొదటిపేజీ తరువాయి

కుదించి, సుమారు 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబులోకి చేర్చడం వల్ల పన్నులు భారీగా తగ్గుతాయని చెప్పారు. ముడిసరుకుపై కూడా పన్నులు తగ్గడం వల్ల ఆయా వస్తువుల ధరలకు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా, మందుల ధరలు కూడా భారీగా తగ్గుతాయని చెప్పారు. తగ్గిన జిఎస్‌టి లాభాలను ప్రజల కు తెలియజెప్పేందుకు జిల్లా అంతటా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రవాణా లాజిస్టిక్స్ పరంగా జి ఎస్ టి 2.0 ద్వారా కలిగిన ప్రయోజనాల పై అవగాహన కార్యక్రమంలో భాగంగా గురు వారం డిటిసి కార్యాలయం నుండి గాంధీ విగ్రహం కూడలి వరకు ఏర్పాటు చేసిన వాహనాల ర్యాలీలో భాగంగా చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ స్వయంగా ట్రాక్టర్ నడిపారు. ర్యాలీ అనంతరం ఎం ఎల్ ఏ మాటా ్లడుతూ భారత ప్రధాని నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో సూపర్ జి ఎస్ టి %-% సూపర్ సేవింగ్స్ లో భాగంగా పలు ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాల పై అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రవాణా లాజిస్టిక్స్ పరంగా జి. ఎస్. టి 2.0 ప్రయోజనాల పై అవగాహన కల్పించడం జరుగుతున్నద న్నారు. సామాన్య ప్రజలకు జి ఎస్ టి 2.0 ద్వారా సవరించిన పన్ను విధానం ద్వారా నిత్యవసరాలు, పాలు, పెరుగు, ఇంటి సరుకులు కొనుగోలులో కనీసం రూ. 2 వేల నుండి గరిష్టంగా రూ. 5 వేల వరకు ఆదా అవుతున్నదన్నారు. చిన్న వాహనాల కొనుగోలు ద్వారా సుమారు ఒక లక్ష రూపాయల నుండి ఖరీదైన వాహనాలకు దాదాపు రూ. 50 లక్షలు తగ్గుతుందన్నారు. పన్నుల విధానాన్ని సవరించి సామాన్య ప్రజలకు మేలు కలిగించిన భారత ప్రధాని నరేంద్ర మోది కి ధన్యవాదాలు తెలిపారు. గృహోపకరణాలు, ఫ్రిడ్జ్, మిక్సీ, గ్రైండర్ లాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యావసరాల ధరలు తగ్గడం తో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. డిటిసి మాట్లాడుతూ జిఎస్‌టి 2.0 వాహనాల ధరలు, రవాణా విడి భాగాలు, ఇన్సూరెన్స్ మొదలైనవి ధరలు తగ్గాయని, ఇది సామాన్యులకు ఎంతో మేలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చూడ ఛైర్మన్ కఠారి అనురాధ, మాజీ ఎం ఎల్ సి రాజసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి నిర్వాకం..!

**- విద్యుత్ స్తంభం ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు**

**- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు..**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు సమీపంలో అయ్యం గారి బేకరి పక్కనే ఉన్న దుకాణం సముదాయమిదీ. ఇది మీరు బాగా గమనిస్తే... మీకు ఇక్కడో అద్భుతం కనబడుతుంది. విద్యుత్ శాఖ వారు నాటిన విద్యుత్ స్తంభం ఆక్రమించి ఏకంగా శ్లాబ్ వేసేశాడు. దాని చుట్టూ నాలుగు దుకాణాలు ఏర్పాటు చేసి అద్దెకు ఇచ్చాడు. ఇక్కడ ఇండియన్ ప్రొవిజన్స్, అమీన్ చికెన్ సెంటర్, లోకేష హెయిర్ స్టైల్, సంగం డెయిరీ అనే దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పట్టణ నడిబొడ్డున విద్యుత్ స్తంభం ఆక్రమించి... అక్రమ నిర్మాణాలు చేసినా... అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నారు. దురదృష్టం కొద్దీ ఏదైనా ప్రమాదం జరిగితే అంతే సంగతులు. శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు వద్ద పాతవరదయ్య పాళెం రోడ్డు అసలే ఇరుకుగా ఉంది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ ప్రాంతంలో ఉదయం నుంచి రాత్రి వరకు విపరీతమైన రద్దీ



ఇన్‌సెట్‌లో షాపు పై భాగంలో వున్న విద్యుత్ స్తంభం

ఉంటుంది. ఇలాంటి రద్దీ ప్రాంతంలో కొందరు దుకాణదారులు రోడ్డు ఆక్రమించారు. తమ వ్యాపారం కోసం దుకాణాలను ముందుకు జరిపారు. ఈ కారణంగా ఆర్టీసీ బస్టాండు వద్ద తరచూ ట్రాపిక్ స్తంభించి పోతోంది. ఈ విషయం పోలీసులకు, పురపాలక శాఖ, రోడ్లు భవనాలు శాఖ, అధికారులకు తెలుసు. అయినా వారు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా పొరబాటున దుకాణం ముందు ద్విచక్ర వాహనం ఒక్క నిమిషం నిలిపినా దుకాణదారులు దౌర్జన్యానికి దిగుతూ... దాడులు చేస్తున్నారు. దీని కథ పక్కన పెడితే... తొట్టంబేడు మండలంలో ఓ పాఠశాలలో సీనియరు రికార్డు అసిస్టెంటుగా పని చేస్తున్న ఓ వ్యక్తి ఆర్టీసీ బస్టాండు వద్ద కొంత రోడ్డు పోరంబోకు ప్రభుత్వ స్థలం ఆక్రమించాడు. ఈ స్థలంలో దుకాణాలు నిర్మించాడు. ఈ దుకాణాలను అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నాడు. ఒక్కొ దుకాణం నుంచి నెలకు రూ.. 10 వేలు వరకు అద్దె రూపంలో వసూలు చేస్తున్నాడు. అదీ ఈయన విద్యుత్ స్తంభం ఆక్రమించి శ్లాబ్ వేయడం గమనార్హం. ఈ అక్రమం అందరూ చూస్తున్నప్పటికీ... ఎందుకో ఏ శాఖ వారు చర్యలు తీసుకోవడం లేదు. విద్యుత్ స్తంభం ఆక్రమించి శ్లాబ్ వేస్తే... ఆ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. ప్రాణాలు పోయిన తరువాత వీరు స్పందిస్తారేమో..? ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ఈ ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. మరి అధికారులు ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

## "బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్" ద్వితీయ మహాసభను జయప్రదం చేయండి..

### -ఉద్యోగులకు వంకీపురం పవన్ పిలుపు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఈనెల 19వ తేదీన గుంటూరులో జరగబోయే "మేమెంతో మాకంత-మనకోసం మనసభ"అనే పేరుతో నిర్వహించే బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 19వ తేదీ గుంటూరులో జరగబోయే సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన కులాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. కావున తిరుపతి జిల్లా నుంచి కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని తమ ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సభకు సంబంధించిన గోడపత్రికను ఫెడరేషన్ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

## నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పురప్రజల గ్రామ దేవత నేత్ర ప్ర దాత, దివ్య క్షేత్రమైన శ్రీ దేశమ్మ దేవస్థానం నూతన బోర్డు ఛైర్మన్ మరియు సభ్యులు ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటగా శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్‌ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఆలయ పురోభివృద్ధికి ప్రభుత్వం నుండి కావలసినటు వంటి చేయవలసినటువంటి పనులు పై ప్రత్యేకంగా నిధులు సమకూ ర్చి మరియు భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో ఆలయ అభివృద్ధికి చాలా కృషి చేయాల్సిన బాధ్యత మీపైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కెఆర్.మనీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి



**పెనుమూరు, మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పెనుమూరులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన పెనుమూరులో శ్రీనీ స్వీట్స్, బేకరీ యజమాని తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంకి చెందిన బాలమురుగన్ బుధవారం రాత్రి 11.30 గంటల సమయంలో తాగునీటి కోసం మోటారును ఆన్ చేయగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరులేకపోవడంతో ఈ ప్రమాదాన్ని ఎవరూ గమనించలేదు. ఉదయం తన భార్య శుభ నిద్రలేచి చూడగా విద్యుత్ షాక్కు గురై మృత్యువాతకు పడి ఉన్న భర్తను చూసి పెద్ద ఎత్తున కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి




**పెనుమూరు, మేజర్ న్యూస్:** గుండెపోటు పై వస్తున్న వ్యక్తికి సహాయ చర్యగా సిపిఆ ర్ చికిత్స అందిం చాలని సామాజిక ఆరోగ్య కేంద్ర మండల వైద్యాధికారి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్ చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెలోని ఏదైనా భాగంలో రక్త సరఫరా ఆగిపోతే దానిని గుండెపోటుగా వ్యవహరిస్తా రు. ఇలాంటప్పుడు అవగాహన ఉన్న వారెవ రైనా వెంటనే స్పందించి సీపీఆర్ చేస్తే పునర్జీ వనం పోసేందుకు అవకాశాలు ఉంటాయి. నిమిషాల వ్యవధిలో నిర్దేశించిన ప్రకారం బాధితుడి ఛాతిపై రెండు అరచేతులు ఒకదానిపై ఒకటి ఉంచి హృదయ స్పందన తిరిగి ప్రారంభమయ్యేలా నొక్కుతూ ఉంటే బతికేందుకు అవకాశాలున్నాయి. ప్రస్తుత కాలంలో పిల్లల నుంచి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యను ఎదుర్కొంటున్నారు. అప్పటివరకు హాయిగా నవ్వుతూ కనిపించిన వారు అప్పటికప్పుడే కుప్పకూలుతుంటారు. ఆటలాడుతున్నవారు ఆకస్మాత్తుగా కన్నుమూస్తుంటారు. హార్ట్? అటాక్? వల్ల తరచూ ఇలాంటి ఘటనలను మనం చూస్తూ ఉంటాం. ఈ నేపథ్యంలో బాధితుల ప్రాణాలను రక్షించటానికి సీపీఆర్(కార్డియో పల్మనరీ రీసస్కిటేషన్) చేయటానికి డాక్టర్లే అవసరం లేదు అవగాహన ఉన్న వారెవరైనా చేయవచ్చని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మధులత, శ్రీ తేజ, హెడ్ నర్స్ నిర్మల, ప్రభ, స్టాఫ్ నర్స్ చంద్రకళ, సీనియర్ ఫార్మసీ అధికారి సయ్యద్ ఇర్షాద్, ల్యాబ్ టెక్నీషియన్స్ సంతోష్, స్థానిక ఏఎన్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేతకు ఎమ్మెల్సీ సన్మానం



**వాకాడు మేజర్ న్యూస్** మాజీ ఎంపీపీ, కొడవలూరు దామోదర్ రెడ్డికి వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులు కావడంతో ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గురువారం వాకాడు నేదురుమల్లి కళాక్షేత్రం ఆవరణంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురళీధర్ మాట్లాడుతూ నిత్యం పార్టీ కోసం కష్టపడిన దామోదర్ రెడ్డిని గుర్తించి పదవి రావడంతో అభినందనలు తెలుపుతున్నాను అన్నారు, పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి, నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, నాగూర్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, రాజారామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో మెరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు**



**కుప్పం, మేజర్ న్యూస్:** రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మునిరాజు గురువారం గుడుపల్లి, రామకుప్పం మండలాల పరిధిలో పలు కార్యక్రమాలు పాల్గొన్నారు. ముందుగా గుడుపల్లి మండల పరిధిలోని శెట్టిపల్లి క్రాస్ వద్ద ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జీవవనరుల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మునిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీతో వివిధ పరికరాలు, జీవవనరులు అందిస్తోందని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. తరువాత ఆయన ఉద్యానవన శాఖ అధికారులతో చర్చించి, రైతులకు అందించే సబ్సిడీ, పంటల వివిధ పథకాలు, సాగు విధానాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకుప్పం వెలుగు కార్యాలయంలో వెలుగు, ఉపాధి శాఖ అధికారులతో సమావేశమై రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పిఒ), ప్రకృతి వ్యవసాయం విస్తరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తరువాత రామకుప్పం మార్కెట్‌యార్డ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న వసతులు, గోదాములు, నీటివసతి, రహదారి వంటి అంశాలను పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, వెలుగు ప్రాజెక్టు ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ కార్మికులకు చట్టాలను అమలు చేయాలి



**గూడూరు, మేజర్‌న్యూస్** ఆర్టీసీ డిపోలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు, మిగతా కార్మికుల వలే చట్టాలు అమలు చేయాలని, ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సి.ఐ.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి తులసీరామ్ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు ఆర్టీసి డిపోలో చట్టాలు అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోలలో పర్యటనలో భాగంగా గూడూరు ఆర్టీసీ డిపోకి చేరుకోవడం జరిగింది. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను కలసి వారి పనివిధానం, మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసి ఎస్‌డబ్ల్యుఎఫ్ మరియు సి.ఐ.టి.యు పట్టణ నాయకులతో కలిసి గూడూరు డిపో మేనేజరు పిసిహెచ్ లక్ష్మిని కలసి డిపోలో పనిచేస్తున్న స్వీపింగ్, వాషింగ్, వివిధ రకాల పనులు చేస్తున్న కార్మికులకు వేతనాలు కాంట్రాక్టర్ ద్వారా సరిగా అందే విధంగా చూడాలని ఔట్ సోర్సింగ్ కార్మికులకు హక్కులు, పనిగంటలు కార్మిక చట్టాలు, అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.డబ్ల్యు.ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి. మల్లికార్జున, జిల్లా సహాయ కార్యదర్శి కె.ఎస్.వాసులు, గూడూరు డిపో అధ్యక్షులు రఘు రామయ్య, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య మరియు కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కమిషనర్‌కు సమస్యలపై విజ్ఞప్తి



**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గంలో పంచాయతీరా జ్ శాఖలో నెలకొని ఉన్న పలు సమస్యలపై కమిషనర్ విఆర్ కృష్ణతేజకు వినతి పత్రం అందచేశారు. గురువారం తాడేపల్లిలోని సంబంధిత శాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ శాఖ కమిషనర్, వి.ఆర్. కృష్ణ తేజ మైలవరపుని కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. అనంతరం నెల్లూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ బాబు, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మరియు రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తీగల చంద్రశేఖర రావ్, ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ లు కృష్ణ తేజను శాలువతో సత్కరించి పూల మొక్కను అందచేయడం జరిగింది.

## లయన్స్ క్లబ్‌చే వృద్ధులకు నిత్యావసరాలు




**గూడూరు, మేజర్‌న్యూస్** లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ వెస్ట్ క్లబ్స్ ఆద్వర్యంలో పేద వృద్ధులకకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్‌వి రావు మాట్లాడుతూ వృద్ధులకు సాయం అందించే ఈ శాస్వత కార్యక్రమానికి మరికొంత ఫండ్ ని సేకరించి ఇంకొంత మందికి సరుకులు పంపిణి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బి సుధాకర్, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎం శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్స్ లయన్ గోపినాథ్ రెడ్డి, లయన్ ప్రసాద్ మరియు క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ లయన్ ఎంజెఎఫ్ లయన్ మురళి నాయుడు, పాస్ట్ జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ గురునాధం, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎస్ఎల్ఎన్ స్వామి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ రవీంద్ర రెడ్డి, లయన్ విజయ భాస్కర్ రెడ్డి, లయన్ హరి కృష్ణ, లయన్ లేడీ కావేరి పాల్గొని కార్యక్రమం ని విజయవంతం చేసినారు.

## పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెనుమూరు, మేజర్‌న్యూస్.** పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు పశు వైద్యులను సంప్రదించాలని పుత్తూరు, పూతలపట్టు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, విజయ మోహన్ తెలిపారు. గురువారం మండలంలోని గంగు పల్లి గ్రామంలో రాష్ట్ర పశు గ్రానాభివృద్ధి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత పశు గర్భకోశ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 50 పశువులకు గర్భ కోసం వ్యాధులను చికిత్సలు అందించి మినరల్ మిక్చర్, మందులు పంపిణీ చేశారు. గొంతు వాపు నివారణ టీకాలు వేయడం, దూడలకు నట్టల నివారణ మందులు తాపడం, పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తుందని, రైతులు వాటిని వినియోగించుకోవాలన్నారు. పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల పశు వైద్యాధికారి సుబ్రహ్మణ్యం, అంజయ్య దీపాన్ని ,జగదీష్, సిబ్బంది వరప్రసాద్, పెరియ స్వామి, కిషోర్ ,రాజేష్ ,నిరోషా, గుణ, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని పాలిచెర్లవారి పాలెం ఉన్నత పాఠశాలలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరిగింది. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో నాంచారంపేట గ్రామవాసి గూడూరులో కానిస్టేబల్‌గా పని చేస్తున్న శనగ మస్తానయ్య దాతృత్వంతో పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ దాతలు ఇచ్చిన సహకారంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి దాతలకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. దాత మస్తానయ్య మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాధవయ్య, శ్రీనివాసులు, ప్రజేంద్ర రెడ్డి, సుగుణ, నాగభూషణమ్మ, మధుసూదనరావు, విధ్యుల్లత, కామేశ్వరి, రవీంద్రలతోపాట విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాయల్ నగర్‌లో సీసీ రోడ్లను నిర్మించండి..

**కమిషనర్‌ను కోరిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం**



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని రాయల్ నగర్ లో సీసీ రోడ్లను నిర్మించాలని, అలాగే అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చొరవ చూపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కోరారు. గురువారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ మౌర్యను డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కలసి రాయల్ నగర్ లోని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాలు కురిసినప్పుడు రాయల్ నగర్ లోని పలు వీధులలో డ్రైనేజీ కాలువల లోని నీరు పొంగి రోడ్లమీద ప్రవహిస్తుందని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే శ్రీనగర్ కాలనీ లో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ను కోరమన్నారు. రాష్ట్రంలోని విజయవాడ నెల్లూరు నగరాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈస్ట్ స్టేట్ ఫుడ్ స్టాల్స్ ను తిరుపతి నగరంలో కూడా చేపట్టే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కమిషనర్ ను కలిసిన కలిసిన వారిలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, ప్రమోద్ ఉన్నారు.

# పలు సమస్యలపై కలెక్టర్‌కు మండల నాయకుల వినతి



**చిల్లకూరు మేజర్ న్యూస్** చిల్లకూరు మండలంలో గురువారం పర్యటించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి సమస్యలపై వినతి పత్రం అందచేశారు. గురవారం మద్యాహ్నం మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ద్వురీరు రాజశేఖర్‌రెడ్డి మండ లప్రధాన రహదారి మరమ్మతులకుఎ గుర్రై ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నట్లు వివరించారు. దీనిపై ఆర్‌అండ్‌బి అధికారులకు తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశాలు ఇస్తామన్నారు. అదే విధంగా పెనుబోలు జానకిరామి రెడ్డి కడివెడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోరు శిథిలావస్థకు చేరి విద్యార్థులుకు తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నందున పరిస్థితి ని జిల్లా కలెక్టర్ కి వివరించారు. నాయకుల వినతికి తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయంగా వేరే బోరు నుంచి పైపు లైన్ వేసి మోటారు కనెక్షన్ ఇచ్చేందుకుతమ తమ నిధుల నుంచి 3 లక్షల రూపాయలు విడుదల చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. అదే విదంగా తొణుకుమాల పంచాయతీ ఉడతావారిపార్లపల్లి వద్ద పలు గ్రామాలకు రాకపోకలకు అనువుగా సాగరమాల రహదారికి అండర్ పాస్ ఏర్ఆటు చేయాలని మండల బిసి సెల్ అద్యక్షుడు మేకల కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేయగా పరిశీలింవచి చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ సుప్రజ, తిక్కవరం ఉపసర్పంచ్ ప్రభాకర్‌యాదవ్, ముత్యాలమ్మ ధర్మకర్తల మండలి సభ్యులు మునిశేఖర్‌గౌడ్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన దేశ సంపద యువతే : వీసీ

# ఘనంగా యువతరంగ్ ప్రారంభం

**- విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం**
**: శాప్ చైర్మన్ రవి నాయుడు**
**- కళలు మానవ వికాసానికి దోహదం**
**: రిజిస్టర్ భూపతి నాయుడు**
**- యువత ప్రోత్సాహం మరువలేనిది**
**: ప్రముఖ సినీ నటుడు అబ్బవరం కిరణ్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశ సంపద యువతేనని, వారి శక్తి సామర్థ్యాలపైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఎస్వీయూ ఉపకులపతి ప్రొఫెసర్ తాత నర్సింగరావు స్పష్టం చేశారు. ఎస్వీయూ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే యువతరంగ్ - 2025 గురువారం ఘనంగా ప్రారంభమైంది. శ్రీనివాస ఆడిటోరియంలో జరిగిన యువతరంగ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విసి ఆచార్య నర్సింగరావు, శాప్ చైర్మన్ రవి నాయుడు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సినీ నటుడు కిరణ్ అబ్బవరం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వీసీ ఆచార్య నరసింగరావు మాట్లాడుతూ మానవ జీవితానికి కళలు, సాహిత్యం వంటివి అవసరమని, అవి మనిషిని ఆదర్శంగా మారుస్తాయని అభిప్రాయపడ్డారు. మన సంస్కృతి సంప్రదాయాలకు కళలు ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. తనకు వ్యక్తిగతంగా కళలు, సంగీతం పట్ల ఆసక్తి ఉన్నా, సాధన చేయడం సాధ్యం కాలేదని తెలిపారు. అయితే, వీలైన మేరకు సంగీతాన్ని నేర్చుకున్నానని చెప్పారు. క్రీడా, సాంస్కృతిక రంగాల్లో యూనివర్సిటీ మంచి గుర్తింపును సంతరించుకోవడం శుభపరిణామం అని తెలిపారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా సాంస్కృతిక అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. తాను యూనివర్సిటీలో చదువుకునే సమయంలో యూత్ ఫెస్టివల్ ఎంతో ఆనందాన్ని ఇచ్చేదన్నారు. అంతకు రెట్టించిన ఉత్సాహంతో యువతరంగ్ -2025 గొప్పగా నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. యూనివర్సిటీ విద్యార్థులను అద్భుతమైన క్రీడాకారులుగా కళాకారులుగా తీర్చిదిద్దడం అవసరం అన్నారు. చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడానికి కళలే ఆధార మని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చదువుకున్న యూనివర్సిటీ అభివృద్ధి పట్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎంతో శ్రద్ధ ఉందని తెలిపారు. యూనివర్సిటీని క్రీడా పరంగా అభివృద్ధి చేయడానికి ధనవంతు సహకారం అందిస్తానని అన్నారు. యూనివర్సిటీ పరిధిలో కళలకు సంబంధించిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ యువతరంగ్- 2025 ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైందని తెలిపారు.





ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సాంస్కృతిక అంశాల పట్ల ఆసక్తి పెరిగి, సమాజంలో సమైక్యత వృద్ధి చెందుతుందని తెలిపారు. కళలు మనిషి మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. యువత ఏదో ఒక కళలో ప్రావీణ్యం సంపాదించాలని కోరారు. ఇందుకు అవసరమైన సహ కారాన్ని విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు కిరణ్ అబ్బవరం సందడి చేశారు. యువతరంగ్- 2025 ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొన డంతో ఎంతో ఉత్తేజం పొందానని తెలిపారు. తనకు వచ్చిన గుర్తింపునకు యువత ముఖ్యకారణం అన్నారు. భవిష్యత్తులోనూ తనను ఇదేవిధంగా ఆదరిస్తారని నమ్మకం ఉందన్నారు.

తొలినాళ్ళలో తనకు లక్ష్యం ఏమిటో అర్థం కాలేదని తెలిపారు. పాతికేళ్ళ వయసులో జీవిత లక్ష్యం అర్థమైందనీ, కళా కారుడిగా రాణిస్తానని నమ్మకం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డెవలప్ మెంట్ కౌన్సిల్, డీన్ ఆచార్య చెంద్రాయుడు, ఆర్ట్స్, కామర్స్, ఇంజనీరింగ్ ప్రిన్సిపాళ్ళు సుధారాణి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ఆచార్య బి వి మురళీధర్, కల్చరల్ అఫైర్స్ కో- ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ ఉదయ్, రాజశేఖర్, ప్రసన్న, స్వరూప్, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ ప్రాంతాల కళాకారులు పాల్గొన్నారు. ఉదయం యూనివర్సిటీలో విద్యార్థిలు భారీర్యాలీ నిర్వహించారు. అన్నమయ్య భవన్ నుంచి శ్రీనివాసా ఆడిటోరియం వరకు కళాబృందాలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. వివిధ రకాల వేషధారణలతో కళా ప్రదర్శనలతో కళా కారులు అందరినీ ఆకట్టుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు సమాంతర వేదికలపై చేపట్టిన సాంస్కృతిక పోటీలు రసవత్తరంగా సాగాయి. సుమారు 30 అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు కళా బృందాలు ప్రదర్శనలు ఇచ్చారు. విజేతలకు ముగింపు సభలో బహుమతులు ప్రదానం చేశారు.




# రోడ్ల విస్తరణ, అభివృద్ధికి ప్రజల స్వచ్ఛందంగా సహకరిస్తున్నారు

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నగరంలో హై రోడ్డులో జరుగు తున్న విస్తరణ పనులను కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. కోర్టు డౌన్ నుంచి సంతపేట లిల్లీ వంతెన వరకు రోడ్డును విస్తరణ, అభివృద్ధి పనులు రెండు నెలల్లో పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా పనులను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీరోడ్డు, హైరోడ్డు విస్తరణ పనులు జరుగుతు న్నాయి. రహదారులు విస్తరించి అభివృద్ధి చేస్తామన్నారు. రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలు, కాలుష్య నియంత్రణలో భాగంగా రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం భవనాల యజమానులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, వారి సమస్యల పరిష్కరించుకుంటూ రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామన్నారు. రోడ్ల విస్తరణ, అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ నగరంలో గాంధీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఇందుకోసం స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తున్నారన్నారు. స్థానిక ప్రజల సహకారంతో రోడ్లను అభివృద్ధి చేస్తామని



చెప్పారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నగరంలోని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు అభివృద్ధి చెందితేనే నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. రోడ్ల విస్తరణకు సహకరిస్తున్న ప్రజలకు, జిల్లా కలెక్టర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కుప్పంలో జిఎస్టీ 2.0పై అవగాహన

**- ప్రభుత్వం పారదర్శక పన్ను వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి ఆర్థిక న్యాయం అందించాలనే లక్ష్యం**
**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన జిఎస్టీ 2.0 విధివిధానాలను ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యం తో కుప్పం పట్టణం 20వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం పాల్గొని, ప్రజలకు జిఎస్టీ 2.0 విధివిధానాలు, వాటి ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు కొత్త జిఎస్టీ విధానం వల్ల చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, స్వయం ఉపాధి పొందే వర్గాలకు పన్ను భారము తగ్గి, వ్యాపార వృద్ధికి దోహదం కానుంది అన్నారు. ప్రభుత్వం పారదర్శక పన్ను వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి



ఆర్థిక న్యాయం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని అన్నారు. పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ జిఎస్టీ 2.0 ప్రజా మిత్ర పథకంగా రూపొందించబడిందని, దీనివల్ల వస్తువులు, సేవల ధరల్లో స్థిరత్వం వస్తుందన్నారు. కేంద్రం రూపొందించిన ఈ విధానం దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కడ అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ సతీష్, రెస్కో డైరెక్టర్ శివ దేవర్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు మంజునాథ్, కౌన్సిలర్ సురేష్, ఎస్టి సెల్ అధ్యక్షులు నాగభూషణం, నాయకులు ఆర్ముగం, తెలుగు మహిళా విభాగ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో టీటీడీ ఎల్ఐసి చైర్మన్


**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర జనసేన ఇన్చార్జ్, హిమాయత్ నగర్ టెంపుల్ లోకల్ అడ్వైజర్ కమిటీ,టిటిడిఎల్ఐసి చైర్మన్ శంకర్ గౌడ్ తిరుమల శ్రీవారి దర్శనార్థం తన కుటుం బంతో కలిసి బుధవారం తిరుమల విచ్చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం బ్రేక్ దర్శనం సమయంలో తన కుటుం బంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తిరుమల ప్రాశస్త్యం ప్రస్తుతం మరింత పెరిగిందని, పరిశు భ్రతలో కానీ, సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పిం చడంలో గాని నిర్వహించే తీరు ప్రస్తుతం చైర్మన్ బిఆర్.నాయుడు పర్యవేక్షణలో చాలా బాగుందన్నారు. అదేవిధంగా లడ్డు ప్రసాదాలు కానీ,శ్రీవారి అన్న ప్రసాదం కానీ శుభ్రత, రుచికరంగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. వీరితోపాటు తిరుపతి జనసేన ఇన్చార్జ్ కిరణ్ రాయల్ శ్రీవారిని దర్శించుకున్నారు.



# చిత్తూరు ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభించిన ప్రధాని మోదీ

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరులో ఇండియన్ ఆయిల్ 60 టిఎమ్‌టిపిఎ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్‌ను కర్నూలు నుండి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌బీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుబీ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సుమారు రూ. 200 కోట్ల రూపాయల విలువైన ఈ అత్యాధునిక చిత్తూరు బాట్లింగ్ ప్లాంట్ సంవత్సరానికి 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది టి యమ్ టి ఆర్ ఎ ఆంధ్రప్రదేశ్ లోని నాలుగు జిల్లాలు, తమిళనాడు లోని రెండు జిల్లాలు కర్ణాటకలోని ఒక జిల్లాలో విస్తరించి ఉన్న 80 మంది పంపిణీదారుల ద్వారా 7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలను అందిస్తుంది. ఈ ప్రాంతంలోని గృహాలు, హోటళ్ళు పరిశ్రమలకు ఎల్పీజీ సిలిండర్లను విశ్వసనీయంగా సకాలంలో సరఫరా చేయడంలో, ఇంధన లభ్యతను మరింత బలోపేతం చేయడంలో పరిశుభ్రమైన, పచ్చని భారతదేశం అనే ప్రభుత్వ దార్శనికతకు మద్దతు ఇవ్వడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుంది. చిత్తూరు బాట్లింగ్ ప్లాంట్‌లో, ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారంలో పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావుబీ ఎమ్మెల్యే పూతలపట్టు . మురళీ మోహన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాల్గొన్నారు. ఇండియన్ ఆయిల్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ స్టేట్ హెడ్ పియూష్ మిట్టల్, సీనియర్ ఇండియన్ ఆయిల్ అధికారులు, ఎల్పీజీ పంపిణీదారులు, స్థానిక పరిపాలన సభ్యులు పెద్ద సంఖ్యలో సాధారణ ప్రజలు చిత్తూరు ప్లాంట్ ప్రాంగణంలో ఒక పెద్ద ఎల్ఈడి వీడియో వాల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.






# భయపెడుతున్న సీజనల్ వ్యాధులు

## - గ్రామాల్లో విజృంభన

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలో తరుచు పడుతున్న వర్షాలు కారణంగా గాలిలో తేమ శాతం పెరగడం వలన బ్యాక్టీరియా,వైరస్లు ముప్పేట దాడి చేస్తున్నాయి.చాలా గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించింది.. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.ఫలితంగా డెంగ్యూ,టైఫాయిడ్,మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. శాంతిపురం పట్టణంలో పాటు పలు గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి.శాంతిపురం పట్టణంలో పలు ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన పారిశుద్ధ్య లోపంతో మురికి నీటిపై దోమలు వృద్ధి చెందుతూ స్థానికుల పై దాడి చేస్తూ రోగుల బారిన పడేస్తున్నాయి.డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. విపరీతమైన జ్వరంతో ప్రైవేట్ ఆస్పత్రులు.. కిటకిటలాడుతున్నాయి. జ్వరం వచ్చిందంటే ఒక పట్టానా వదలడం లేదు.మహమ్మారి కరోనాతో ఆర్థికంగా కుదేలైన ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం సోకిన వారికి ప్లేట్ లెట్స్ కౌంట్ పడిపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.సాధారణ జ్వరం అని భావించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ప్లేట్ లెట్స్ తగ్గిపోయి ముప్పు పొంచి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. వర్షాకాలం సమయంలో పారిశుద్ధ్యం పట్ల పంచాయితీ సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారు. వర్షం కారణంగా అన్ని ప్రాంతాల్లో నీటిని తొలగించడం. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం జనావాసాల మధ్య వేసిన చెత్త తొలగించడం వంటి పనులు మొక్కుబడిగా చేస్తున్నారు.మండల పరిధిలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి.శాంతిపురం, రాళ్ళ బుడుగురు పి ఎచ్ సి లలో డాక్టర్ల కొరత, ఏ ఎన్ ఎం ల కొరత కారణం గా ప్రభుత్వ ఆసుపత్రుల వైపు కన్నెత్తి చూడడానికి కూడా రోగులు బయపడుతున్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల భారీ నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు. సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలులిఈ సీజన్లో దోమలు కుట్టడం వలన మలేరియా డెంగు వంటి వ్యాధులు వస్తుంటాయి.కనుక దోమలను కట్టడి చేసే ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి చుట్టూ ఇంట్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి పాతబడిన సామగ్రి, పూల కుండీలో నీరు నిల్వ ఉండకుండా చేయాలి.దోమ తెరలను వాడాలి మస్కిటో లిక్విడ్ బదులుగా సహజసిద్ధమైన నూనెలు వాడాలి వెల్లుల్లి వేపాకు పొగ వంటి దోమలను తరిమి వేస్తాయి.దోమల కుట్టకుండా చూసుకుంటే వ్యాధులు రాకుండా మనల్ని మనం రక్షించు రక్షించుకోవచ్చు ఈ సీజన్లో టైఫాయిడ్ కూడా సహజంగానే చాలా మందికి వస్తూ వుంటుంది. కలుషితమైన నీరు ఆహారాలను తీసుకుంటే వాటిలో ఉండే బ్యాక్టీరియా ఈ వ్యాధిని కలగజేస్తుంది.కనుక బయట ఆహారం అసలు తినరాదు ఇంట్లో వండుకున్న ఆహారాన్ని వేడిగా ఉండగానే తినేయాలి చల్లని రోజుల తరబడి నిలువ ఉన్న ఈ పదార్థాలను తినరు రాదు. కూరగాయలు,మాంసమును శుభ్రంగా కడిగి బాగా ఉడికించి తినాలి.అలాగే త్రాగు నీరుని బాగా వేడి చేసి చల్లారిన తర్వాత త్రాగాలి.ఈ జాగ్రత్తలు పాటిస్తే టైఫాయిడ్ రాకుండా అడ్డుకోవచ్చు ఇవే కాకుండా,కలరా విరేచనాలు వంటివి కూడా ఈసీజన్లో చాలా మందికి వస్తూ ఉంటాయి.కనుక పరిశుభ్రతను పాటించాలి.ఆహార పదార్థాల్ని వేడిగా ఉండగానే తినాలి బయట తినే ఆహారాలు చాలా వరకు ఫుడ్ పాయిజనింగ్ కలుగచేస్తాయి.అలాగే మాంసాన్ని సరిగ్గా ఉడికించికుండానే తింటే విరేచనాలు అవుతాయి. కనుక జాగ్రత్తలను పాటించాలి దీంతో ఆయా సమస్యలు రాకుండా చూసుకోవచ్చు వర్షాకాలంలో వైరల్ ఫీవర్ దగ్గు జ్వరం సాధారణంగా వస్తూ ఉంటాయి. అందువలన వర్షంలో వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దుమ్ము ధూళి ఉండే ప్రదేశాల్లో మనం నాసిక రంధ్రంలోకి వైరస్ చేరకుండా ముక్కకు మాస్కో లేదా కర్చీఫ్ అడ్డంగా పెట్టుకోవాలి తగ్గిన తుమ్మిన కర్చీఫ్ ను అడ్డంగా ఉంచుకోవాలి.





# మేధా గురుదక్షిణామూర్తికి విశేష పూజలు



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వెలసిన మేధా గురుదక్షిణా మూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనం తరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# టపాకాయలు విక్రయానికి అనుమతులు తప్పనిసరి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో టపాకాయల విక్రయాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని టపాకాయలు విక్రయాలు చేయదలుచుకున్న వ్యక్తులు అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. టపాకాయలు కాల్చే సమయంలో వ్యక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు.

# ముక్కంటి సేవలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల చిత్రపటం, పెద్ద ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి, బిజెపి నాయకులు కోలా ఆనంద్ పాల్గొన్నారు.



# చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ పరాకామణి హుండీ ఆదాయం లెక్కింపు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న శ్రీ చెం గాళ్ళ మ్మ పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఉన్న పరా కామణి హుండి లెక్కింపు కార్యక్రమాన్ని గూడూరు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, సహాయ కమీషనర్ ప్రసన్న లక్ష్మి పర్వేక్షణలో గురువారం హుండి తెక్కింపును ప్రారంభించారు. 102 రోజులకు గాను 59 లక్షల 79 వేల 520 రూపాయిలు, నగదు. అంతే కాకుండా బంగారం 48గ్రాములు, వెండి 69 గ్రాములు, విదేశీ కరెన్సీ యు యస్. ఎ డాలర్స్ 185, సింగపూర్ డాలర్స్ 15, యు.ఎ.ఇ . ధీరామ్స్ 30, సౌదీ రియాల్స్ 15, సెంట్రల్ బ్యాంక్ 1/2 దినార్, నేపాల్ రూపాయలు 10, ఆదాయం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, మెప్మా సభ్యులు, శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి మహిళా సేవా సమితి సభ్యులు, చెంగాళమ్మ పరమేశ్వరీ భక్త బృందం, విశ్రాంతి బ్యాంక్ ఉద్యోగులు, పోలీస్ శాఖ సిబ్బంది, రెవిన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్

**చిత్తూరు (ప్రతినిధి, మేజర్ న్యూస్) :** నేడు చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం లక్ష్మీ నగర్ కాలనీ నందు శుక్రవారం ప్రజాదర్బార్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తప్పక హాజరుకావాలన్నారు.



# ధన్వంతరి జయంతి కార్యక్రమం జయప్రదం చేయండి

– బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నాయి బ్రాహ్మణులు కులదైవం ధన్వంతరి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తేది శనివారం ఉదయం 8 గంటలకు తిరుపతి పట్టణం గాంధీభవన్ లో రాష్ట్రంలో సుమారు వెయ్యి మంది నాయి బ్రాహ్మణులతో నాదస్వరం మరియు డోలు విద్వాంసులతో శోభయాత్ర మరియు కచేరి ఉండును. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , తిరుమల దేవస్థానం చైర్మన్ బి రాజగోపాల్ నాయుడు, తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాస ఇతర నాయకులు పాల్గొంటారు. కావున శ్రీకాళహస్తి పట్టణంలో నాయి బ్రాహ్మణ సోదరులందరు తమ యొక్క నాదస్వరం, డోలు వాయిద్యాలతో మీ యొక్క దైవం ధన్వంతరి జయంతి కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరారు.

# పశువైద్య అధికారులకు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీన్ ప్రొ.ఆర్.వి.సురేష్ కుమార్, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ ప్రొ.వైకుంఠ రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్ డాక్టర్ ఆదిలక్ష్మమ్మ అధికారులను ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పండ్లు, పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పరిపాలనలో అనుభవం కలిగిన అధికారులను రావడం విశ్వవిద్యాలయం అభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. అధికారులను సన్మానించిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాంబాబు నాయక్, వైస్ ప్రెసిడెంట్ డా.వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ డా.లక్ష్మీకవిత, జాయింట్ సెక్రెటరీ డా.నవీన్ కుమార్, డా. సుప్పు, డా. కుట్టి కుమార్, డా. సుధాకర్ గౌడ్ ఉన్నారు.

# తడలో ఓ మోస్తారు వర్షం

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం తెల్లవారుజాము నుండి ఓ మోస్తారు వర్షం కురుస్తుంది ఈ వర్షం రైతులకు ఊరట లభించినప్పటికి పట్టణంలో వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు వీధులు జలమయమయ్యాయి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అండర్ బ్రిడ్జి పక్కన ఉన్న సర్వీస్ రోడ్లో మురికి నీరు చేరుకోవడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు మురుగు నీళ్లు నిలవ లేకుండా తగు చర్యలు చేపడుతున్నారు.

# ఈ-పంట నమోదు వేగవంతం చేయండి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** రైతులు పండించిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించాలని మండల వ్యవసాయాధికారిణి సంగీత తెలిపారు.గురువారం మండలంలోని పేయనపల్లి వడ్డీ ఇండ్లులో ఈ క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. విఆర్ఓ భవదీప్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయిజ లు ఉన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని తడ పిఎసిఎస్ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. స్థానిక పిఎసిఎస్ కార్యాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తడ మండలంలో ఇప్పుడిప్పుడే వ్యవసాయ పనులు మొదలవుతున్నాయని రైతులకు అందించేందుకు 2200 బస్తాలు యూరియా అందుబాటులో ఉందని అన్నారు కావున యూరియా కావలసిన రైతులు కార్యాలయానికి విచ్చేసి అవసరమైన మేరకు యూరియాను తీసుకోవలసినదిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు రవి, సుధాకర్, సీఈఓ రామయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సురేష్‌బాబుకు జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రూరల్ మండల తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సురేష్ జన్మదిన వేడుకలను గురువారం చిత్తూరు రూరల్ మండల టీడీపీ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పూలమాల, సాలువ వేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోహన్‌రాజ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, చిత్తూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గిరినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్, చిత్తూరు మండలం మహిళా అధ్యక్షురాలు రేవతి, ప్రసాద్, కుప్పయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ లపై రైతులకు అవగాహన కల్పించాలి: ఏఎంసి చైర్మన్ జిఎం రాజు



**గుడిపల్లి, మేజర్ న్యూస్ :** కుప్పం నియోజకవర్గం ఉద్యానవన శాఖ అధికారులతో గురువారం కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి రైతులకు వస్తున్నటువంటి సబ్సిడీలు ఏ విధంగా రైతులకు చేరవేయాలో అదే విధంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాల గురించి అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి కూడా రైతులకు అందుబాటులో ఉండి వారికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ వాటి వలన కలుగు లాభాలను , ప్రభుత్వం రైతులకు ఏ విధమైనటువంటి రాయితీలతో కూడిన పథకాలను అందిస్తుందో వాటిని విస్తృతంగా ప్రచారం చేయాలని. కుప్పం ప్రాంతంలో రైతులు కేవలం కొన్ని పంటలకే పరిమితం అయ్యారని అవి కాకుండా వినూత్నంగా ఆలోచించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చే పంటలపై వారికి క్షుణ్ణంగా వివరిస్తూ ఆ పంటలను రైతులతో వేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సెట్టిపల్లి లో ప్రకృతి వ్యవసాయ శాఖ వారు ఏర్పాటుచేసిన నూతన జీవన వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెట్టిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు యల్లప్ప, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రైతులకు యూరియా కొరత లేదు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులకు యూరియా కొదతలేదని శ్రీకాళహస్తి ఏడిఏ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు యూరియా మూడు దపాలు పొందేందుకు కార్డులు అందజేస్తున్నారు. శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ(ఏడిఏ) కార్యాలయంలో రైతులకు యూరియా కార్డులను శ్రీకాళహస్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలాలు కలిగిన రైతులు మీ మీ గ్రామాల్లో రైతు సేవ కేంద్రాలు వద్ద మీ యొక్క రైతు వారి పట్టాను తీసుకెళ్లి యూరియా కార్డులు పొందవచ్చు అన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు యూరియా కొరత లేదన్నారు. రైతులు యూరియా పొందడానికి కార్డులు అందజేస్తున్నామని ప్రతి రైతుకు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. కౌలు రైతుకు కూడా యూరియా కార్డు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ కావాల్సిన యూరియాను రైతు సేవ కేంద్రాల్లోనూ, సింగల్ విండోల వద్ద, ఇతర షాపులు వద్ద విరివిరిగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి (ఏవో) సురేందర్ రెడ్డి, రైతుల పాల్గొన్నారు.

# జీఎస్టీ ఫలాలు అందివ్వకుంటే కఠిన చర్యలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో సూపర్ జీఎస్టీ 2.0 ఫలాలు ప్రజల దరిచేరనీయకుంటే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తి మోటారు వాహనాలు తనిఖీ అధికారి దామోదర్ నాయుడు, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ చిన్నారెడ్డి సంయుక్తంగా హెచ్చరించారు. స్థానిక శరవణ ఆటోమొబైల్స్ కార్యాలయంలో గురువారం శ్రీకాళహస్తిలోని ఆటోమొబైల్స్ డీలర్స్ కు సూపర్ జీఎస్టీ–2.0పై అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశ ప్రజలపై రూ.2 లక్షల కోట్ల మేర వస్తు, సేవా పన్ను మినహాయింపు దక్కుతుందన్నారు. మోటారు వాహనాల రంగంలో జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గిందని, తద్వారా వాహనాల కొనుగోళ్లు ఊపందుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆటోమొబైల్స్ డీలర్స్ దుకాణాల వద్ద తగ్గిన జీఎస్టీ వివరాల ధరల పట్టికను ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆటోమొబైల్స్ డీలర్స్ ప్రసాద్ రెడ్డి, మురళీ కృష్ణారెడ్డి, హీరో షోరూం మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య , వివిధ షోరూంల నిర్వాహకులు, వాహన వినియోగదారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో సామాజిక వేత్త రామలింగం ఆధ్వర్యంలో క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలని ప్రోత్సహించే లక్ష్యంతో రూ.40 వేల విలువైన క్రీడా పరికరాలను పిఎంకె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,రామలింగం చేతులు మీదుగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు రామలింగం లాంటి సామాజిక వేత్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని ప్రోత్సహించే పెద్ద మనస్సు ఉన్న రామలింగంను అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ఫాన్, టీడీపీ యువ నాయకులు ప్రమోద్, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి



**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి తులసి తెలిపారు. గురువారం మండలంలోని ఎర్రావారిపాలెం హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి ఆధ్వర్యంలో 9, 10 తరగతి విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, టీబి, హెచ్ఐవి పైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. హెచ్ఐవి ఎలా వస్తుంది, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను తెలిపారు. అనంతరం సైకిల్ ర్యాలీ, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవిందయ్య, రవీంద్ర, సోమేశ్వర్, శంకర్ నాయుడు, ఉషారాణి, హరికృష్ణ, హరినాథ్ రెడ్డి, కోర్ సంస్థ ప్రతినిధులు విజయలక్ష్మి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో మంత్రి కొల్లు రవీంద్రకు, మాజీ మంత్రి చిన్న రాజప్పకు ఘన స్వాగతం

– రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్



**తడ, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీ కర్నూలు జిల్లాలో పర్యటన లో భాగంగా గురువారం విచ్చేశారు. ఈ సభలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు మరియు మాజీ మంత్రి చినరాజప్పకు ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ కర్నూలు జిల్లాలోని పంచలింగాల పుల్లూరు టోల్గేట్ వద్ద ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం మంత్రి మాజీ మంత్రి వీరిని ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఏపీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు, బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు ఉన్నారు.

# శ్రీరామలో జూడో పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, జెఎన్‌టియు స్పోర్ట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల జూడో క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జెఎన్‌టియు పరిధి లోని వివిధ కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొని జూడో క్రీడలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపిక పోటీలు నిర్వహణకు గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన జి.రవిచంద్ర ఎంపికలు చేపట్టారు. తిరుపతి అనంతపూర్ శాప్ ప్రతినిధులు గోపి ఆలీ విచ్చేసి క్రీడాకారులకు జూడో పోటీలు నిర్వహించి వారిలో ఉత్తమ ప్రదర్శన చేసిన క్రీడా కారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో జూడో పోటీలకు క్రీడాకారులు ఎంపికలు చేపట్టడం అభినందనీయమన్నారు. డైరెక్టర్ మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి ,ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర , ఫిజికల్ డైరెక్టర్స్ పి.వినోద్ కుమార్, కె.లక్ష్మీ సౌజన్య క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల పోటీలు ఛాంపియన్‌షిప్ కైవసం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ అంతర్ కళాశాలల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలలో పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినిలు ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం విజేతలుగా నిలిచిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ అభినందించారు. బాస్కెట్ బాల్, కోకో, టేబుల్ టెన్నిస్ (సింగిల్స్ అండ్ డబుల్స్), టెన్నికాయిట్ పోటీలలో విన్నర్లు గాను, బాల్ బ్యాడ్మింటన్ (సింగిల్స్ అండ్ డబుల్స్), కబడ్డీ, చెస్ పోటీలలో రన్నర్లు నిలిచి విజేతలుగా నిలిచారన్నారు. ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీలలో విద్యార్థినిలు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడం కళాశాలకు గర్వకారణం అన్నారు. ఈ విధంగా పోటీలలో పాల్గొని విద్యార్థినిలలో పోటీ తత్వం నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. గెలుపు ఓటములు సమభావంతో చూసి గొప్ప భావాలను ఆటల ద్వారా విద్యార్థినిలు అభ్యసిస్తున్నారని తెలిపారు. ఇందులో కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా. భారతి, సైకాలజీ విభాగాధిపతి డా.భద్రమణి, డా.భువనేశ్వరి దేవి, పద్మశ్రీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో విశాఖలో హైటెక్ విప్లవం

**- టీడీపీ మండల యువ నాయకులు మల్లు ప్రసాద్**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైన గూగుల్ క్లౌడ్ సంస్థ 1.33 లక్షల కోట్ల పెట్టుబడి,2 లక్షల మందికి ఉపాధి కల్పనతో,విశాఖపట్నంకు నూతనంగా రావడం నవ్యాంధ్రప్రదేశ్ సాంకేతిక పరంగా ఎంతో మేలు చేకూరుస్తుందని శిరసనంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు మల్లు ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకొచ్చి హైదరాబాదును సైబరాబాద్ గా ఏ విధంగా అభివృద్ధి చేశారో అదేవిధంగా నేడు కూడా సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు అదేవిధంగా నేడు విశాఖపట్నంకు సాంకేతిక నగరంగా అభివృద్ధి చేసేందుకు వారి ఇరువురి కృషి అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయంలో గత ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 16 నెలలోనే 11.20 లక్షల కోట్లు వచ్చాయని, వీటితో పాటు సుమారు పది లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు.

## తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కల్పించండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** తడి చెత్త పొడి చెత్త సేకరణ పై గ్రామస్తులకు అవగాహన కలిగించాలని ఎంపీడీవో బాలాజీ కోరారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణాత్మక కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు పంచాయతీల ద్వారా తడి చెత్త పొడి చెత్త సేకరణ జరుగుతున్నదని, స్వయం సహాయక సంఘాల లీడర్లు, వివో లీడర్లు, వివోఏలు( వివో ఆర్గనైజర్ అసిస్టెంట్లు) వివో సమావేశాలలో, సంఘ సమావేశాలలో మహిళల అందరికీ ఈ విషయమై అవగాహన కలుగజేయాలని ఎంపీడీవో బాలాజీ, డిఆర్పి మోహన్ సూచించారు. గురువారం వివో లీడర్లు, సంఘమిత్రులతో, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఇంటింటి నుండి ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమ అమలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అంజనీ దేవి, గీతాంజలి, బాలాజీ, రాజేష్, జనార్ధన్ రెడ్డి , రిజ్వాన, వివోఏలు జగన్, జానకి, నీలవేణి, పార్వతమ్మ, కరుణ, కొండయ్య, రామయ్య, తడి చెత్త పొడి చెత్త సేకరణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించి జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన సీఆర్పీలు లక్ష్మీపార్వతి, శివరాణి పాల్గొన్నారు.

## పాలూరు లక్ష్మి మనోహర్‌కు నేదురుమల్లి నివాళులు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం జంగాలపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైయస్సార్సీపి నాయకులు పాలూరు లక్ష్మి మనోహర్ రెండు రోజుల క్రితం మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి .అనంతరం వారి సతీమణిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.అనంతరం వారి కుటుంబ సభ్యులతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి వైయస్సార్సీపి పార్టీ అన్ని వేళల్లో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తాగునీటి బోరు ఏర్పాటు చేయాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు త్రాగునీరు బోరు మరియు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని గంగాధర్ నెల్లూరు జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు మరియు మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ జిల్లా కలెక్టర్ కు సుమిత్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మామిడి రైతులకు సబ్సిడీ ఋణం సకాలంలో దగ్గరుండి పర్యవేక్షణ చేసి మంచి ప్రతిఫలం తీసుకొచ్చినందుకు కృతజ్ఞతలు. కార్వేటి నగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు కొత్త బోరు, ఆరో ప్లాంట్ మంజూరు చేయాలి.ఎస్ఆర్ పురం మండలం, పొదలపల్లి గ్రామానికి అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు చేయాలి.పారదర్శకంగా కన్వర్షన్ చేయడానికి సహకారం కోరడం. కార్వేటి నగరం మండలం రాజుల కండ్రిక గ్రామం వద్ద ఇరిగేషన్ కు సంబంధించిన పాపరగుంట పునరుద్ధరణ.గౌరవ ప్రభుత్వ విప్, కూటమి ఎమ్మెల్యే డాక్టర్ ఈఎం థామస్ దృష్టికి కూడా తీసుకెళ్లి త్వరగా మంజూరు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రుద్ర, ప్రతాప్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

## ఓబీసీల హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తాం

**-జబ్బాల శ్రీనివాసులు**




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** దక్షిణ భారతదేశంలోని ఓబిసిల హక్కుల సాధనే లక్ష్యంగా తమ అసోసియేషన్ పనిచేస్తుందని సౌత్ ఇండియా అదర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 12వ తేదీ ఆదివారం విజయవాడలో సౌత్ ఇండియా ఓబీసీ సెమినార్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, ఇందులో అధ్యక్షుడిగా జబ్బాల శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడిగా తట్టి అర్జున్ రావు, గౌరవ సలహాదారుడిగా సమ్మె అప్పారావు యాదవ్,కోశాధికారిగా హరీష్ బసవయ్యలతోపాటు 17 మందిని కార్యవర్గ సభ్యులుగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు.నేటి నుంచి సౌత్ ఇండియా మొత్తం పర్యటిస్తూ ఓబీసీ కులాల అభివృద్ధికి రాజకీయ అవకాశాలు అలాగే వ్యాపారస్తులను ప్రోత్సహించే దిశగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానం చేశామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,బీద మస్తాన్ రావు,పాక సత్యనారాయణ,మాజీ ఎంపీ సాగర్ నాయక్,గోవా మాజీ ఉప ముఖ్యమంత్రి చంద్రకాంత్ కవలేకర్, అలాగే ఓబీసీ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. తమ అసోసియేషన్ తరపున భవిష్యత్తులో బీసీ కులాల లక్ష్యసాధనకై తాము కృషి చేస్తామన్నారు.

## సచివాలయం సిబ్బందికి శిక్షణ

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు గురువారం నగరి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ లో సచివాలయ సిబ్బందికి ఒకరోజు సామర్థ్యాల పెంపుపై శిక్షణ కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్టనర్స్ అయినా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి. క్రిష్ణారెడ్డి, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిజినల్ డైరెక్టర్ చలపతి రాజు రిసోర్స్ పర్సనస్‌గా డాక్టర్ కె.శ్రీనివాస్ రమదేవి ఇందులో పాల్గొని శిక్షణ ఇవ్వటం జరిగింది.



## సిఎస్సిలో టెలి లా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా మేనేజర్ సతీష్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** సతీష్ ఇక పై సిఎస్ సి సెంటర్లో న్యాయపరమైన సేవలు కూడా ప్రారంభిస్తున్నట్లు సిఎస్ సి జిల్లా మేనేజర్ సతీష్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి టెలి-లా ప్రోగ్రామ్ కోసం న్యాయ శాఖ (డి ఓ జె), భారత ప్రభుత్వం, సి. ఎస్. సి ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ ఒక మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ (ఎం ఓ ఏ)పై సంతకం చేశాయి. న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సమక్షంలో ఈ సంతకం జరిగిందని ఈ చొరవతో భారతదేశం అంతటా పౌరులకు ఉచిత ప్రీ లిటిగేషన్ చట్టపరమైన సహాయాన్ని అందించడం, గ్రామీణ, అణగారిన వర్గాలపై ప్రత్యేక దృష్టి సారించడం, అందరికీ అందుబాటులో, సరసమైన న్యాయం లభించేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది. సమీప కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్ సి)ని సందర్శిస్తే అక్కడ ఉన్న గ్రామ స్థాయి వ్యవస్థాపకునికి మీ సమస్య తెలిపితే కేసు రిజిస్టర్ చేస్తారన్నారు. తరువాత న్యాయవాదుల ద్వారా న్యాయ సలహాలిచ్చి మీ సమస్యను పరిష్కరించి మీ కేసు పూర్తి చేస్తారన్నారు. కట్నం, కుటుంబ వివాదాలు,గృహ హింస, లైంగిక వేధింపులు, భూసమస్యలు మహిళలు, పిల్లలు సీనియర్ సిటిజన్ల నిర్వహణ, నేరపూరిత సమస్యలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై దారుణాలు వంటి ఇతర చట్టపరమైన విషయాలు పై విషయాలపై అన్నిటికీ సిఎస్ సి సెంటర్లో సేవలను పొందవచ్చని ఆయన తెలిపారు.

### విద్యార్థులకు పొగాకు వద్దు ఆరోగ్యం ముద్దుపై అవగాహన



**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** మండలం రాచ కండ్రిగ గ్రామం, స్కూల్ నందు విద్యార్థులతో కలిసి, ఏఎన్ఎం కవిత, ఎం ఎల్ హెచ్ పి నిఖిల, స్కూల్ హెడ్మాస్టర్ కుమార్ స్వామి, అంగన్వాడి టీచర్ సుగుణ, ఆశా వర్కర్ వాణి సమక్షంలో విద్యార్థులతో కలిసి, పొగాకు వద్దు ఆరోగ్యం ముద్దు అనే స్లోగన్స్ ,వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పొగాకు వల్ల కలిగే అనారోగ్య సమస్యలను కవితల ద్వారా అందరికీ వివరించారు. ధూమపానం ఒక వ్యసనం, జీవితాలను చేయును నాశనం. ధూమపానం లేని కుటుంబం, ఆనందాలను వెదజల్లే బృందావనం, విద్యార్థులు పోస్టర్లు, నినాదం చేశారు. దీనివల్ల సమాజంలో కూడా అవగాహన వస్తుందని తెలిపారు.

### దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోదీ సేవలు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ప్రపంచం మెచ్చేలా భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో త్వరలో చేరుతున్నానని స్వర్ణ భూమి ట్రస్ట్ చైర్మన్ మాజీ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉడమలకుర్తి మాజీ సర్పంచ్ సురేష్ రాజు అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం ఉడమలకుర్తి పంచాయతీ ఉడమలకుర్తి గ్రామంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి రాజేంద్రన్ సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జ్యోతి రెడ్డి బిజెపి మహిళా నాయకురాలు రాజమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న చల్లా రామచంద్రారెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఏర్పాటుచేసిన సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి ముడెప్ప సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 17 నెలలు కావస్తున్నదని ఈ 17 నెలల కాలంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని , ప్రజలు జీఎస్టీ భారంతో సతమతమవుతున్నారని సమయంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జీఎస్టిని తీసుకురావడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వ లో కల్తీ మద్యం తాగడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి నీ ఓర్వలేకే వైయస్సార్సీపి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని దుష్ ప్రచారం చేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రాము, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఏపీఎంఐ హరి కిషోర్, ఎంపిఐ సుప్రియ, ఆర్బిఐ పనింద్ర మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు సి.ఆర్.రెడ్డి, పోలీస్ గిరి, ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్, సయ్యద్ సుహేల్, షామీర్, సద్దాం క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ మంగళం సోమశేఖర్ కంగా నెల్లూరు వెంకటరమణ చదలవెంకటరెడ్డి ఇబ్రహీం, ఐటిడిపి కుమార్ బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు, మర్లపల్లి వెంకటరెడ్డి అయూబ్ ఖాన్, నరసింహులు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరదరాజన్ శర్మకు విసి ఘన సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అద్వైత వేదాంత విద్యార్థి వరదరాజన్ శర్మను విసి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ఘనంగా సత్కరించారు. అద్వైత వేదాంతరత్న బిరుదును కంచి కామకోటి పీఠం, కంచి వేద వేదాంత శాస్త్ర సభ ద్వారా సంస్కృతవర్సిటీ విద్యార్థి వరదరాజన్ శర్మను అందుకున్న సందర్భంగా గురువారం అద్వైత వేదాంత విభాగం అధ్యాపకుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా విసి కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం విద్యార్థి వరదరాజన్ శర్మకు అద్వైత వేదాంత శాస్త్రంలో అద్వైత వేదాంత రత్న బిరుదు లభించడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. పరమాచార్య గురుకుల కేంద్ర డైరెక్టర్ ప్రొ.కె.గణపతి భట్, ఐ.క్యూ.ఎ.సి డైరెక్టర్ ప్రొ.సతీష్.కె.ఎస్, అద్వైత వేదాంత శాస్త్ర బోధకులు బ్రహ్మశ్రీ శ్రీహరి శివరామ దాయగుడే, డా.నాగరాజ్ భట్, డా.మనోజ్ షిండే, వేదాంత విభాగ ఆచార్యులు, విద్యార్థులు వరదరాజన్‌కు అభినందనలు తెలిపారు.



# సాగరమాల ప్రాజెక్టు క్రిస్ సిటీ అభివృద్ధి పనులపై సమీక్ష



## రూ.4500 కోట్ల పనులు.. కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో ఈ ప్రాంత భవిష్యత్ మారి పోతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న సాగరమాల ప్రాజెక్టు పనులపై సమీక్షించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగరమాల ప్రాజెక్టు కింద గ్రీన్ ఫీల్డ్ హైవేల పనులను పరిశీలించినట్లు తెలిపారు. కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులు మొత్తం నాలుగు ప్యాకేజీలుగా రూపుదిద్దుకున్నాయన్నారు. 125 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ల నిర్మాణం కోసం రూ.3000 కోట్ల వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్లు ప్రధానంగా చెన్నై-కొలకత్తా జాతీయ రహదారిని కృష్ణపట్నం పోర్టుతో అనుసంధానించేలా రూపకల్పన చేయబడ్డాయి అన్నారు. నాయుడుపేట కృష్ణపట్నం పోర్టు (సౌత్ గేట్) వరకు సుమారు 36 కిలోమీటర్లు, వరగలి క్రాస్ కృష్ణపట్నం పోర్టు వరకు సుమారు 35 కిలోమీటర్లు ముత్తుకూరు పరిధిలో సుమారు 19 కిలోమీటర్ల ప్యాకేజీ ఇంకో ఇంటర్నల్ కనెక్టివిటీ ప్యాకేజీ, కలిపి మొత్తం నాలుగు ప్యాకేజీలుగా నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు తెలిపారు. ఈ నాలుగు ప్యాకేజీలలో మూడు తిరుపతి జిల్లా పరిధిలో, ఒక ప్యాకేజీ నెల్లూరు జిల్లా పరిధిలో ఉన్నాయని ఈరోజు అన్ని ప్యాకేజీలను సైట్‌లో పరిశీలించి, భూసేకరణ, మైనింగ్, ఇరిగేషన్ తదితర శాఖలతో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులలో మూడు ప్యాకేజీలు 2025 డిసెంబర్ నాటికి, మిగతా ప్యాకేజీ 2027 జూన్ నాటికి పూర్తి కానున్నాయన్నారు. ఈ హైవేలు పూర్తయితే కృష్ణపట్నం పోర్టుకు కనెక్టివిటీ మరింత బలపడుతుందన్నారు, దీని వలన ప్రాంతీయ పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ మరింత పెరుగుతాయన్నారు. అదే విధంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (క్రిస్ సిటీ) ప్రాజెక్టు కింద సుమారు 2500 ఎకరాల్లో రూ.1200 కోట్లతో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి 2025 జనవరిలో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా పనులు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కూడా 2026 డిసెంబర్ నాటికి పూర్తి కానుందని తెలిపారు. మొత్తం రూ.4500 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులు గూడూరు నియోజకవర్గ పరిధిలో శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ పనుల పురోగతిని సమీక్షలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ బానుప్రకాష్‌రెడ్డి, ఎస్‌ఐ సురేష్‌బాబు, రెవెన్యూ అధికారులు సిబ్బంది, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్లు మరియు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో సమీక్షి నిర్వహించారు.



## శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ స్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం సందర్భంగా గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పలు ప్రదేశాల్లో శుద్ధి గావించడం జరిగింది. అనంతరం భక్తులను ఉదయం 09.30 గంటల తర్వాత సర్వ దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నీవా నది పరివాహక ప్రాంతాల ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నీవా నదికి వరదలు వచ్చినా.. పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి నగరంలోని నీవా నది పరివాహక ప్రాంతాలైన తోట పాలెం ఎటివార, దోభీ ఘాట్, వీరభద్ర కాలనీ, తేనబండ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సంతపేట లిల్లీ బ్రిడ్జి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. నదికి అవతల ఉన్న కుటుంబాలతో మాట్లాడారు. సంతపేట విజయలక్ష్మి కాలనీ నుండి రోడ్డు సౌకర్యం కల్పించి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎమ్మెల్యే.. మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం వీరభద్ర కాలనీలో పర్యటించి స్థానికంగా దెబ్బతిన్న కల్వర్టరును పరిశీలించారు. అనంతరం తేనబండ కల్వర్టరును వరద నీటిలో దాటుకొని వెళ్లి పరిశీలించారు. స్థానిక ప్రజలు, విద్యార్థులతో మాట్లాడారు. నీవా నదిపై వంతెన నిర్మించాలని వారు కోరగా.. వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాత్కాలిక చర్యల్లో భాగంగా తేనబండ నుంచి సంతపేట విజయలక్ష్మి కాలనీ వరకు ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేసి బాగు చేయాలని





మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు బాగా కురవడంతో చెరువులను చాలా వరకు చెరువులు నిండిపోయి వాగులు పొంగుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. లిల్లీ బ్రిడ్జిని పరిశీలించాం. ప్రమాదకరంగా ఉంది. ఈ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ ప్రతిపాదనలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనంతగా నీవా నదికి వరదలు రావడంతో ఈ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిని ముందే ఊహించి నదిలో జేసీబీ సాయంతో ముళ్లపొదలు, పూడిక తొలగించడం జరిగిందని. దీంతో వరద ప్రభావం త్వరగా తగ్గింది. నీవా నది పరివాహ ప్రాంతాల ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఇదివరకే రూ.175 కోట్లతో వంతెనలు, కల్వర్టర్లు, రీటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి, సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నీవా నది వరదలతో ఇబ్బందులు పడ్డ వీరభద్ర కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నిత్యవసర సరుకులతో కూడిన బ్యాగును అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, వెంకటేష్ యాదవ్, పచ్చప్ప, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, నగర, తెలుగు మహిళా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా బర్సి ఉత్సవాలను జయప్రదం చేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

హథీరాం బావాజీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్ర, శనివారం రెండు రోజుల పాటు తిరుపతి రూల్, వేదాంతపురం వద్దనున్న హథీరాం బావాజీ ఆలయంలో హథీరాం బావాజీ స్వామి విగ్రహ, ప్రతిష్ట, బర్సి ఉత్సవాలకు జిల్లాలోని బంజారాలందరూ పాల్గొని జయప్రదం చేయాలని హథీరాం బావాజీ ఆలయ చైర్మన్ శివ నాయక్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణనాయక్ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం హథీరాం బావాజీ స్వామి విగ్రహ ప్రతిష్టతో పాటు విశేష పూజలు హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు వేదాంతపురంలోని హథీరాం బావాజీ ఆలయం నుంచి గాంధీ రోడ్డు హథీరాం మఠం వరకు శోభాయాత్ర ఉంటుందని తెలిపారు.

# యువగళంగా మారిన యువతరంగ్

## - ఎస్వీయూలో తెలుగు భాషకు తీరని అవమానం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ స్టూడెంట్ వెల్ఫేర్, అండ్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే యువతరంగ్ పూర్తిగా యువగళంగా మారిందని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. గురువారం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చేసిన ఏర్పాటలో ఎక్కడ కూడా తెలుగు పదాలు లేకపోవడం బాధాకరమన్నారు. ఆహ్వాన పత్రికలు, బ్యానర్లులో ఆంగ్లము హిందీ భాషలు తప్ప తెలుగు భాషకు చోటు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయంలో ఈ విధంగా జరగడం నిర్వహణ నిర్లక్ష్యమే కారణమని వాపోయారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్టేజ్ బ్యానర్లు, బెలూన్లు కూడా తెలుగుదేశం పార్టీ జెండా రంగులతో, నారాలోకేష్ యువగళం తలపించేలా అలంకరించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వి వర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ అశోక్ కుమార్, నేషనల్ లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు సుందర్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీలు తెలుగుదేశం పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయని విమర్శించారు. విద్యార్థుల సొమ్ముతో నిర్వహించే కార్యక్రమాల్లో అధికార పార్టీకి అనుకూలంగా భజనలు జరుగుతున్నాయని, యువతరంగ్ ఆహ్వాన పత్రికలో హిందీని రుద్దచేస్తూ తెలుగు భాషను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో వాలంటీర్లుగా పనిచేసే విద్యార్థులకు పసుపు రంగులో ఐడీ కార్డులు ఇచ్చారని, బయటి వ్యక్తులను కార్యక్రమంలోకి తీసుకువచ్చి విద్యార్థుల మీద ఆధిపత్యం చూపిస్తున్నారని తెలిపారు. తక్షణమే యూనివర్సిటీలో హిందీ అక్షరాలతో ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించి తెలుగు అక్షరాలతో కొత్త బ్యానర్లు ఏర్పాటు చేయాలని




విసి, అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బ్యానర్లు చింపివేసే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |



## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 65 వవారం డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, తేజ, మనీ, మహేష్, నవీన్, చందు, ముని చంద్ర, రాజా, చందు, వీర మహిళలు బత్తెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకురాలు కుమార్తె నిశ్చితార్థంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మాజీ కౌన్సిలర్ లతమ్మ కుమార్తె నిశ్చితార్థం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన వధూవరులను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, కొల్లూరు హరినాథ్ నాయుడు, సాధనమున్న రాయల్, బుల్లెట్ జయశ్యామ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీ




**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఆర్డీవో ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గురువారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా రవాణా, లాజిస్టిక్ రంగానికి, వాహనాల కొనుగోలు,నిర్వహణ కర్చుపై జీఎస్టీ 2.0 లాభాలను ప్రజలకి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జీఎస్టీ స్లాబుల తగ్గింపు వల్ల సన్న, చిన్న కారు రైతులకు వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గిందన్నారు. అలాగే గృహోపకరణాలు, తదితర వస్తువులపై జీఎస్టీ తగ్గడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ రాజ్ కుమార్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ జుమ్ దాము తదితరులు పాల్గొన్నారు.

## టపాకాయల విక్రయాలకు అనుమతులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు పట్టణం నడిబొడ్డున బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో టపాకాయల విక్రయాలకు దుకాణాల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా గురువారం ఆర్డీ ఓ భవాని, ఎమ్మార్వో రాము, ఎస్సై రమణల ఆధ్వర్యంలో బి ఎం ఎస్ క్లబ్ ఆవరణాన్ని పరిశీలించారు. అనుముతులపై ఆర్డిఓ ని వివరణ కోరగా ఇప్పుడే పరిశీలించాంగా సమయం ఇంకా ఉంది ఎమ్మార్వోకి తెలియజేస్తానన్నారు.



## జిఎస్టీ 2.0 అవగాహన ర్యాలీ : ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్సీ శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టీ 2.0 విధానాల వల్ల సాధారణ ప్రజలు, వ్యాపార వర్గాలకు కలిగే ప్రయోజనాలను తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో గురువారం నాడు రవాణా శాఖ ఆధ్వర్యంలో కుప్పం పట్టణంలో ర్యాలీ ఘనంగా జరిగింది. పట్టణంలోని ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ షోరూముల యజమానులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని, కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ వల్ల ప్రజలకు కలిగే లాభాలను వివరించారు. అనంతరం ఆయన ట్రాక్టర్‌ను స్వయంగా నడపడం పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన కంచర్ల శ్రీకాంత్ జిఎస్టీ 2.0 విధానం సాధారణ ప్రజలకు అనుకూలంగా రూపుదిద్దుకుంది. వాహనాలు, వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గింపుతో రైతులకు, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభించనుంది. వ్యాపారవేత్తలకు సులభమైన పన్ను విధానం, పారదర్శక వ్యవస్థ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, టౌన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ సలహా కమిటీ సభ్యులు రాజ్ కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, నియోజకవర్గ మైనారిటీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, ఆటో యూనియన్ నాయకులు ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే జీవిత ఆశయం : డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** సమాజ సేవే తన జీవిత ఆశయమని ప్రముఖ సంఘం సేవకులు, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడుకండ్రిగ మండలం గోవిందప్పకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు 70మందికి గురువారం ఆయన విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు వంటి సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్



యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... తాను గత కొన్నేళ్లుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో వేలాది మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. తాను పేద కుటుంబంలో జన్మించినందున... పేద విద్యార్థుల కష్టాలు తెలుసన్నారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. అందుకే పేద విద్యార్థులను తాను ప్రోత్సహిస్తున్నానని కోటేశ్వరబాబు తెలిపారు. గోవిందప్పకండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సుబ్రహ్మణ్యం సూచనల మేరకు తాను ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తున్నన్నారు. ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చలముని, స్వరూప, పవిత్ర, విశాలాంధ్ర తొట్టంబేడు విలేకరి పురుషోత్తం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

**నగరి, మేజర్ న్యూస్:** ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య గత ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయాలని , కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి అనేక సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్మిక సంఘం ఏఐటియుసి అనుబంధం నవంబర్ 3తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు మున్సిపాలిటీలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సమ్మెకు సంబంధించి సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి శేఖర్ సతీష్ వారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు జీతాల పెంపు, మున్సిపల్ కార్మికులు చనిపోయిన వారి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం, ఔట్సోర్సింగ్ కార్మికులను అప్కాస్ కింద చేర్చడం డైలీ వేజ్ కింద పని చేస్తున్న కార్మికులను అవుట్సోర్సింగ్ కింద తీసుకురావడం, నగరపాలక సంస్థల్లో, మున్సిపాలిటీల్లో, నగర పంచాయతీల్లో 2011 ప్రకారం జనాభా జనగణన జరగలేదు కాబట్టి జనాభా నిష్పత్తి ఆధారంగా కార్మికుల సంఖ్య పెంచాలని, మున్సిపల్ కార్మికులకు 30 శాతం పిఆర్సి ప్రకటించాలని, మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి ఇంజనీరింగ్ సిబ్బంది కి జీతాలు పెంచాలని తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నవంబర్ 3న సమ్మెకు పిలిపించిందని నగరి మున్సిపాలిటీ పరిధిలో కూడా సమ్మెను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి కోశాధికారి శేఖర్ నాయకులు నాగరాజు సతీష్ చిన్నురాసు సుబ్రహ్మణ్యం రాజేష్ ఎల్లమ్మ విమల వెంకటమ్మ పార్వతి తదితరులు పాల్గొన్నారు.




## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారి చిత్రపటాన్ని పూర్వీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెనుమూరులో బై పాస్ రోడ్డు నిర్మించాలి

**– డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు**
**టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, మండల కేంద్రమైన పెనుమూరు లో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన రాసిన లేఖలో గ్రామంలో ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్టాండు నుంచి బస్సులు సంతగేటు, హై స్కూలు, ప్రాథమిక పాఠశాల, బజారు మీదుగా కార్వేటినగరం వైపు వెళ న్నాయి అన్నారు. దీనితో ఒక్కో సారి ట్రాఫిక్ జామ్ అవుతోందని తెలిపారు. బస్టాండు తూర్పు వైపు నుంచి బజారు అవతల ఉన్న కార్వేటినగరం రోడ్డు వరకు 0.5 కి.మీ బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండు నుంచి దాదాపు 150 మీటర్ల రోడ్డు ఉందని, మరో 500 మీటర్ల రోడ్డు నిర్మాణం చేస్తే సరిపోతుందని వివరించారు. ఈ మార్గం మాస్టర్ ప్లాన్ లో పొందు పరచి ఉందని అన్నారు. ఆరు నెలల క్రితం పెనుమూరు తహసీల్దారు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక కూడా పంపారని తెలిపారు. గతంలో ఈ దారిలో రాక పోకలు జరిగేవి అన్నారు. ఒక వైసిపి నేత కుటుంబ సభ్యులు వంక, కమ్మవారి మిట్ట ( గాండ్ల వారి మిట్ట) కలిపి 2.5 ఎకరాలు ఆక్రమించుకుని దారిని అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారులపై వత్తిడి తెచ్చి రోడ్డు నిర్మాణం చేపట్టకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో కూడా వైసిపి నేతలు పెత్తనం చెలాయించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి మండల, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ అండ్ ఇంటెన్సివ్ ప్రోగ్రాం యొక్క వర్క్ షాప్

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ద్రావిడ యూనివర్సిటీ నందు ఇనోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే బిఎస్సీ కంప్యూటర్స్ బి బి ఏ ,బీకాం కంప్యూటర్స్ కు చెందిన విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ అండ్ ఇంటెన్సివ్ ప్రోగ్రాం యొక్క వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం గవర్నమెంట్ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కిరణ్ కుమార్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ వర్ధిని, అకడమిక్ డీన్ కేశవ మూర్తి ,వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, వర్క్ షాప్ ప్రోగ్రామ్ లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనే లక్ష్యంగా సాగాలి



**శ్రీకాళహస్తి అర్జున్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్వేటినగరం డైట్ సీనియర్ లెక్చరర్ ఏ హేమలత అన్నారు. పట్టణంలోని ఆర్ పి బి ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ బిపి అగ్రహారం పాఠశాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో టీచర్ హ్యాండ్ బుక్స్, అసెస్మెంట్ బుక్స్, విద్యార్థుల ప్రగతి, హోలిస్టిక్ కార్డ్స్, స్టూడెంట్ అటెండెన్స్ విద్యాప్రవేశ్, రీడింగ్ అండ్ రైటింగ్ ఎబిలిటీ, ఎఫ్ ఎల్ ఎన్, టీచింగ్ అట్ రైట్ లెవెల్ (టెరల్) అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం భోజనాన్ని పరిశీలించిన ఆమె స్వయంగా వంటకాలను తిని చూచి రుచికరంగా శుచికరంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, నౌజియా, సి ఆర్ ఎం టి మునిమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల వైకాపా, రాష్ట్ర పాల ఏకిరి కమిటీ అధ్యక్షుడికి హనుమాన్ ఘాట్ అయోధ్య మహారాజ్ కళ్యాణ్ దాస్ స్వామీజీ ఆహ్వానం

**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పాల ఏకిరి కమిటీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా కుటుంబ సభ్యులను, యం.బి. దిలీప్ రాజా కుటుంబ సభ్యులను ఆశీర్వదించి గురువారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులు సమేతంగా అయోధ్య మందిరానికి రావలసిందిగా వారిని కళ్యాణ్ దాస్ స్వామీజీ, వారి బృందం ఆహ్వానించారు..



# ఘనంగా దీపావళి కవి సమ్మేళనం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ, ఈతరం కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా దీపావళి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆచార్య కొలకలూరి మధు జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధ వాతావరణం నేడు అందరూ చవిచూస్తున్నారని, దీనిపట్ల విద్యార్థులలో అవగాహన ఏర్పరచడానికి "ప్రపంచం–యుద్ధం– శాంతి" అనే అంశాన్ని కవిత్వ పోటీ ఎంచుకున్నామన్నారు. ఈతరం కవిత అధ్యక్షులు ఆచార్య ఎస్వీడి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు కథలపై మక్కువతో కథలను ఎక్కువగా రాయగలుగు తున్నారు. కానీ కవిత్వంపై అవగాహన లేదన్నారు. నాటి కవులు శ్రీశ్రీ, కృష్ణశాస్త్రి వంటి వారి కవిత్వంలో యువత చైతన్యం పెంపొందించుకొని కవిత్వం రాయాలన్నారు. ఈతరం కవిత వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తులో జరగబోయే అంశాలను తెలిపేది కవిత్వమన్నారు. అనంతరం ప్రపంచం–యుద్ధం–శాంతి అనే అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనం పోటీలు నిర్వహించారు. ఇందులో తెలుగు అధ్యయన శాఖ మొదటి బహుమతి ఎ.మోహిత, రెండవ బహుమతి పి.మాధవి, మూడవ బహుమతి ఎన్.వాసవి అందుకున్నారు. న్యాయశాఖ ఎమ్.ఫరీద, బి జయలక్ష్మి ఎమ్ఎమ్ఎమ్, వి.వెంకట లావణ్య, కె.వసంత శోభా రెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కవిత్వ పోటీకి న్యాయ నిర్ణేతలు గా డా.వై.సుభాషిణి, డా.బి.లక్ష్మీప్రియ వ్యవహరించారు. ఆకుల మల్లేశ్వర రావు, డా.దుబగుంట్ల రామకృష్ణ,బత్తుల రవి, పేరూరు బాల సుబ్రహ్మణ్యం, కె.విశ్వనాథ్, రామ్మోహన్ రెడ్డి పద్మావతి మహిళా యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది సెల్వం కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో డా.వై.సుభాషిణి డా.డి.యువశ్రీ డా.బి.లక్ష్మీ ప్రియ, రామ్మోహన్ రెడ్డి పద్మావతి మహిళా యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు, ప్రాజెక్ట్ అసిస్టెంట్లు, న్యాయశాఖ విద్యార్థులు, బి ఎస్ సి స్టాటిస్టిక్స్ విద్యార్థులు, మీడియా మేనేజ్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్సిటీ ఉన్నతికి కృషి చేస్తా : విసి నర్సింగరావు వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా తనకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, వర్సిటీ ఉన్నతికి తన వంతు కృషి చేస్తానని ప్రొఫెసర్ విసి తాత నర్సింగరావు స్పష్టం చేశారు. ఎస్వీయూ నూతన విసిగా నియమితులైన విసి తాత నర్సింగరావును గురువారం ఏబిఆర్ఎస్ఎం ప్రతినిధులు, జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంతా లక్ష్మణ్ జి సమక్షంలో మర్యాదపూర్వ కలిసి ఉపకులపతి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం వల్ల నేటి విద్యార్థులకు ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా విద్య ఉపాధి, శిక్షణ నైపుణ్య రంగాలలో అత్యున్నత శిక్షణ అందుకోవాలని ఆ దశగా విశ్వవిద్యాలయాలు చర్యలు తీసుకోవాలని గుంతా లక్ష్మణ్ జి కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ ఏం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ విభాగం కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలసుబ్రమణ్యం, టీటీడీ విద్యాసంస్థల కన్వీనర్, ఎస్వీడబ్ల్యు పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం పద్మావతమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి రమేష్ బాబు, ఇంటర్మీడియట్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రియ వర్ధన బాబు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు పి.బాలాజీ ఉన్నారు.



# మహిళల భద్రతే సమాజ భవిష్యత్ : విద్యార్థుల ఆత్మ రక్షణ భద్రతపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మహిళల భద్రతే సమాజ భవిష్యత్ అని శక్తి టీమ్ సభ్యులు అన్నారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మహిళా డిఎస్పి శ్రీలత సూచనలతో సిఐ తమీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆత్మ రక్షణ భద్రతపై శక్తి టీం సభ్యులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, సెల్‌ఫోన్ల దుర్వినియోగం, లోన్ యాప్‌ల మోసాలు, అపరిచిత వీడియో కాల్స్, లింక్‌ల ప్రమాదాలు గురించి తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు, వ్యక్తిత్వ వికాసం, కరాటే, స్వీయ రక్షణ పద్ధతులు, మత్తు పదార్థాల ప్రమాదాలు, విద్య ప్రాముఖ్యత, మహిళలపై జరుగుతున్న సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# చిత్తూరు అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిత్తూరు అభివృద్ధి కి సహకరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో భేటీ అయ్యారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి చిత్తూరు నగర అభివృద్ధిపై చర్చించారు. ప్రధానంగా రహదారుల విస్తరణ, భూయజమానుల సమస్యల పరిష్కారం, పరిహారం, రహదారుల అభివృద్ధి పనుల వేగవంతంపై చర్చించారు. నీవా నది వరదల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా నీవా నదిపై నిర్మించాల్సిన వంతెనలు, కల్వర్టులు, రీటెనింగ్ వాల్ సంబంధించి నిధుల సమీకరణ తదితర అంశాలపైనా మాట్లాడారు.



# వలస కార్మికుడికి తీవ్ర గాయం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** వలస కార్మికుడికి కంపెనీ బయట జరిగిన ప్రమాదంలో కాలు కి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని పెన్నేపల్లి లోని ఎం.ఎస్ అగర్వాల్ కంపెనీ బయట చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ఎం.ఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న వలస కార్మికుడు రాహుల్ గాంధీ కంపెనీ బయట వర్షానికి లారీ దిగబడి పోవడంతో క్రేన్ సహాయంతో దానిని బయటకు తీసుకెందుకు రాహుల్ గాంధీ వెనక నుండి క్రేన్ డ్రైవర్ కు లెఫ్ట్ రైట్ అంటూ సూచనలు ఇవ్వగా ఒక్కసారిగా క్రేన్ డ్రైవర్ రాహుల్ గాంధీ కాలును క్రేన్ టైర్ తో తొక్కించాడు. దీంతో రాహుల్ గాంధీ కాలుకి తీవ్ర గాయమైంది. వెంటనే క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కంపెనీ యాజమాన్యం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ డ్రైవర్ మాత్రం పరారిలో ఉన్నట్లు సమాచారం.

# రవాణాశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** "వికాస్ విశ్వాస్ నమ్మకమైన అభివృద్ధి" కార్యక్రమం నాలుగో వారంలో భాగంగా, బాలాజీ తిరుపతి జిల్లాలోని ఆరు సర్కిళ్ల వాణిజ్య పన్ను శాఖ అధికారులు జిల్లా సమన్వయకర్త (జీఎస్టీ ఛాంపియన్షిప్) అయిన జాయింట్ కలెక్టర్ , జిల్లా మానిటరింగ్ అధికారి అదనపు కమిషనర్ (వాణిజ్య పన్నులు) ఆధ్వర్యంలో, జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో గురువారం రవాణా శాఖ సహకారంతో కార్యక్రమాలు నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో చిన్న వాహన ర్యాలీలు రవాణా శాఖ వాణిజ్య పన్ను శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గూడూరు, వెంకటగిరి, మంగళం-తిరుపతి, చంద్రగిరి, సుల్లురుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఆటోలు, టాక్సీలు, లైట్ మోటార్ వాహనాలతో ర్యాలీలు నిర్వహించబడ్డాయి. ప్రజలకు నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను తెలియజేసే లక్ష్యంతో ఈ ర్యాలీలు చేపట్టబడ్డాయి. ఈ సందర్భంగా జీఎస్టీ 2.0 వల్ల వస్తువుల ధరలు తగ్గడం, వినియోగదారులకు అందుబాటులో వస్తువులు చేరడం, వ్యాపార సౌలభ్యం పెరగడం వంటి అంశాలను వివరించారు. ముఖ్యంగా రెండు చక్రాల వాహనాలు, అన్ని రకాల కార్లు (లగ్జరీ వాహనాలు తప్ప), ట్రాక్టర్లు వాటి స్పేర్ పార్ట్స్ ధరల్లో వచ్చిన తగ్గింపును ప్రజలకు వివరించారు. అలాగే "బిఫోర్ అండ్ ఆఫ్టర్ జీఎస్టీ" ధర తేడాలను చూపించే ఫ్లయర్లు ప్రజలకు పంపిణీ చేశారు. రవాణా సంఘాల అవగాహన సమావేశాలు రవాణా సంఘాల ఆధ్వర్యంలో వివిధ పట్టణాలు, మండల కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, వ్యాపారులు, డ్రైవర్లు ప్రజలకు జీఎస్టీ 2.0 వల్ల లభించే ప్రయోజనాలను వివరించారు. ఇందులో పన్ను విధానాల సరళత, ఆపరేటింగ్ ఖర్చుల తగ్గింపు, ఆదా పెరుగుదల వంటి అంశాలను చర్చించారు. సమావేశాల ద్వారా జీఎస్టీ 2.0 వాణిజ్య సౌలభ్యం, ఇంధన వ్యయ తగ్గింపు రవాణా రంగంలో సౌకర్యవంతమైన వ్యాపార వాతావరణం సృష్టించడంలో ఎలా దోహదపడుతుందో వివరించారు. "బిఫోర్ అండ్ ఆఫ్టర్ జీఎస్టీ" ఫ్లయర్లు ప్రజలకు పంపిణీ చేశారు.

## ముద్ది కుప్పంలో కోటి సంతకాల సేకరణ

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం ముద్ది కుప్పం లో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి జీడి నెల్లూరు ఇన్చార్జి కృపా లక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేస్తూ జీవో విడుదల చేయడం దారుణమని అన్నారు ప్రైవేట్ పరం చేస్తే పేద విద్యార్థులు నష్టపోతారని కోట్లు పెట్టి సీట్లను కొనాల్సిన పరిస్థితి వస్తుందన్నారు పేద విద్యార్థులు అంత డబ్బులు పెట్టి చదవలేరని ఈ పి పి పి విధానాన్ని రద్దు చేయడానికి జగనన్న ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందన్నారు దీనిని గవర్నర్ కు పంపి దీనిని రద్దు చేయడానికి కృషి చేస్తామన్నారు కూటమి ప్రభుత్వం పెట్టే ఇబ్బందులకు ఎవరు ఆధైర్య పడవద్దని కార్యకర్తలకు తాను అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మనీ ఎంపీపీ సరిత జనార్ధన్ జిల్లా ఉపాధ్యక్షుడు గురువారెడ్డి సర్పంచ్ సీనయ్య గిరిబాబు ఎంపీటీసీ సిద్దయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అధ్యక్షులు శ్యామ్ రాజ్ హరి ప్రసాద్ రెడ్డి అల్లి ముత్తు కాలప్ప భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచెర్ల మండల ఇన్చార్జి తహసీల్దార్‌గా కిరణ్ కుమార్



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండల ఇన్చార్జి తహసీల్దార్ గా కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మునుపు తహసీల్దార్‌గా పనిచేస్తున్న అమరనాథ్ ను చిత్తూరు కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లారు. దీంతో రొంపిచెర్ల తహసీల్దార్ కార్యాలయంలోనే డిప్యూటీ తహసీల్దార్ గా పని చేస్తున్న కిరణ్ కుమార్ ను ఇన్చార్జి గా బాధ్యతలు కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, భూ సమస్యల పరిష్కారం పై తమవంతు కృషి చేస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేరుగా సంప్రదించాలని కోరారు.

## పీఎం మోదీకి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రధానమంత్రి పర్యటనలో భాగ స్వాములైయ్యారు. ఇందులో భాగంగా కర్నూలు హెలిపాడ్ వద్ద ప్రధాని మోదీకి తిరుగు ప్రయాణంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వీడ్కోలు పలికారు. అనంతరం తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అమరావతికి బయలు దేరడంతో ఆయనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వీడ్కోలు పలికారు.

## శాప్ చైర్మన్‌కు కోచ్ సబ్ స్టాఫ్ కృతజ్ఞతలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తిరుపతి నెల్లూరు జిల్లాలకు సంబంధించిన ప్లే అండ్ ప్లే కోచ్, సబ్ స్టాఫ్ బృందం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది పాత వేతనాలను విడుదలకు శాప్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు గురువారం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడును మర్యాదపూర్వ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శశిధర్ ఉన్నారు.

## బీసీ, ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్



**పలమనేరు మేజర్ న్యూస్** 16.10.2025 న మధ్యాహ్నం గం.3.00 లకు అర్బన్ స్పెషల్ ఆఫీసర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా డా.డి రవీంద్ర, పలమనేరు పురపాలక సంఘములోని మెప్మా కార్యాలయమును సందర్శించి సదరు సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించడము జరిగినది. పట్టణములోని బీసీ బాలుర హాస్టల్ ను, ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించి భోజన సదుపాయాలల గురించి విచారించి సంతృప్తి చెందడము జరిగినది. సదరు హాస్టల్ ల యందు శానిటేషన్ ఇంకనూ మెరుగు పరచాలని సంబందిత అధికారులను ఆదేశించడమైనది. పట్టణములోని ఎద్దులసంత వీధిలోని నీటిసరఫరా పంప్ హౌస్ ను సందర్శించడము జరిగినది. నీటి సరఫరా క్లోరినేషన్ గురించి ఆర్.స్నేహ ప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్ వారిని అడిగి తెలుసుకొనడము జరిగినది. హెల్త్ డిపార్టుమెంటు వారితో కో-ఆర్డినేషన్ చేసుకొని పట్టణములో వర్షాకాల ప్రభావము వలన అంటువ్యాధులు ప్రభలకుండా నీరు నిల్వ ఉన్న కొబ్బరి చిప్పలు, టైర్లు, నీటి తొట్టెలు, డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రము చెసుకొనవలెనని తగిన సూచనలు జారీ చేసియున్నారు. పై కార్యక్రమము నందు అర్బన్ స్పెషల్ ఆఫీసర్,ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా డా.డి రవీంద్ర, మెప్మా సిబ్బంది శ్రీరాములు ఆర్..స్నేహ ప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్, మెప్మా సి ఎం ఎం, వి.బాబా, సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## కుమ్మరపల్లిలో పోషణ మాసం కార్యక్రమం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, కుమ్మరపల్లి అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్లు సుస్మిత, లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారం పై గర్భవతులు, బాలింతలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం రెడ్డి మంజుల, అంగన్వాడీ వర్కర్స్ లక్ష్మీదేవి, సుస్మిత, అంగన్వాడీ హెల్పర్ మీనా తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ భవన నిర్మాణ పనులు తనిఖీ



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మోడల్ స్కూల్ పను లను ఆర్డబ్ల్యూఎస్ డీఈ కిషోర్ గురువా రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చి నాటికి తరగతి గదులు నిర్మాణం పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 10 తరగతి గదులను సిద్ధం చేసి విద్యార్థులకు ఇస్తామని చెప్పారు. భవన నిర్మాణాలకు నిధుల కొరత లేదన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. కాంట్రాక్టర్ కూడా పనులను వేగవంతంగా చేస్తున్నారని అన్నారు. పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి ప్రదీప్, ఏఈ వేణుగోపాల్, కాంట్రాక్టర్ బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ పేటలో ఉచిత వైద్య శిబిరం




**పెళ్లకూరు మేజర్ న్యూస్:** మండలంలోని బంగారమ్మ పేట గ్రామ పంచాయతీ నందు నెల్లూరు లో ప్రముఖ ఆసుపత్రి నారాయణ జనరల్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు ఎవరైన కంటి సమస్యలు,మోకాళ్ళ సమస్యలు,గుండె సమస్యలుతో బాధపడుతున్న వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా టెస్ట్ లు నిర్వహించి ఎవరికైన ఆపరేషన్ అవసరమైతే ఉచితంగా నారాయణ ఆసుపత్రి వారు చేయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ పిఆర్వో నందకిషోర్, డాక్టర్ నివిత, డాక్టర్ ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఈవో నాగరత్నమ్మ పదోన్నతి

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఈవోగా పనిచేస్తున్న నాగరత్నమ్మకు పదోన్నతి పై ఎస్ఆర్ పురం బదిలీ కావడంతో ఆమెను స్థానిక సర్పంచి ధనంజయవర్మ మరియు వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ ధనంజయవర్మ మాట్లాడుతూ పంచాయతీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు మాజీ సర్పంచ్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కోటి సంతకాల సేకరణ, గ్రామ కమిటీలు కార్యక్రమం

**పూతలపట్టు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశా లు ప్రకారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండలము కు చెందిన నల్లంగాడు, శెట్టేరి, తుంబపాలెం, గ్రామ పంచాయతీల నందు గ్రామ కమిటీ అనుబంధ విభాగాల కమిటీలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమని ప్రారంభించిన పూతలపట్టు నియోజవర్గ మాజీ శాసనసభ్యులు మరియు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు పాలేరు రామచంద్రారెడ్డి, రాష్ట్ర పాల ఏకిరి విభాగ అధ్యక్షులు మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం. బి కుమార్ రాజా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరియు పలమనేరు మాజీ ఎమ్మెల్యే లలితా కుమారి, సింగల్ విండో మాజీ చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు థామస్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి జన్నావుల సురేంద్ర, జిల్లా కార్యదర్శి గోవిందస్వామి, జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, సోషల్ మీడియా అధ్యక్షుడు శైలేష్,యూత్ అధ్యక్షులు గజేంద్ర, నాయకులు మహేంద్ర ,మంజునాథ్,, నల్లంగాడు గ్రామపంచాయతీ నాయకులు స్థానిక నాయకులు పాలక్షి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృపా సాగర్ రెడ్డి, సర్పంచ్ ధనుంజయరావు,ఎంపీటీసీ ఉషశ్రీ ,ఉప సర్పంచ్ శంకర, దామోదర్ రెడ్డి, భాను, త్రిలోక్ రెడ్డి ,అమర్నాథరెడ్డి, రవిచంద్రారెడ్డి, మీరా, సెట్టేరి గ్రామ పంచాయతీ నాయకులు మహేంద్ర రెడ్డి, గిరిబాబు,రమేష్, సీతారామరెడ్డి, కేశవరెడ్డి, కేశవులు, యువరాజ్, గోవిందయ్య, వెంకటేష్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ అనస్తీసియా డే వేడుకలు

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** రుయా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ అనస్తీసియా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ అనస్తీషియా దినోత్సవం సందర్భంగా ఇలా చేసిన తరువాత అనస్తీషియాలజిస్ట్ కొన్ని సూచనలు ఇచ్చారు . 1)మీరు ఎప్పటి వరకు ఉపవాసం ఉండాలి,ఏమి తీసుకోవాలి,ఏమి తీసుకోకూడదు,ఎప్పటి వరకు తీసుకోవాలి అని మీకు సూచిస్తారు. 2)మీరు ఏ మందులు ఆపివేయాలి, ఎప్పటి నుండి తీసుకోకూడదు, ఎప్పుడు తీసుకోవాలి అని మీరు ముందుగానే తీసుకొనే మందులతో పాటు కొత్తగా ఏమన్నా మందులు తీసుకోవాలన్న విషయాలను వెల్లడిస్తాయి. 3)మీకు ఎటువంటి అనస్తీషియాఇస్తారు ,దానిని మీకు ఎలా ఇస్తారు,దాని గురించి మీకు ఏమైనా సందేహాలు ఉన్నా మీకు నివృత్తి చేస్తారు. 4) ఆపరేషన్ తరువాత కూడా మీరు పాటించే జాగ్రత్తల గురించి మీకు ముందుగా వివరిస్తారు.
5) మీకు ఉన్న సందేహాలు అన్ని వివరించిన పిదప మీనుంచి సమ్మతి పత్రం పై సంతకం తీసుకుంటారు.

పేషంట్ గా మీరు చేయాల్సిన పనులు

1)అనస్తీషియాలజిస్ట్ చెప్పినట్లుగా ఉపవాసం ఉండడం
2)అనస్తీషియాలజిస్ట్ మీ గురించి అడిగి నప్పుడు అన్ని వివరాలు అతనికి అందచేయడం.
3)మీరు వేసుకొనే మందుల గురించి సందేహాలు నివృత్తి చేసుకోవడం
4) సమ్మతి పత్రం పై సంతకం చేయునపుడు మీరు క్షుణ్ణంగా చదివి ,ఒకవేళ మీకు చదవడం రాక పోతే సహాయకుల చేత చదివించి అర్థం చేసుకొని సంతకం చేయడం.
5)మీకు అనస్తీషియా గురించి ఎటువంటి సందేహాలు,అపోహాలు వున్న తప్పక వాటిని నివృత్తి చేసుకోవడం.

సాధారణ అపోహాలు అనస్తీషియా గురించి

1) స్పైనల్ అనస్తీషియా ఇచ్చినపుడు తరువాత మీకు వెన్ను నొప్పి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇది ఒక అపోహ మాత్రమే ,మీకు స్పైనల్ అనస్తీషియా ఇచ్చినపుడు వెన్ను నొప్పి వచ్చే అవకాశాలు లేవు
2)అనస్తీషియా అనేది అందరికీ ప్రమాదం. ఇందులో కూడా నిజంలేదు.,నూటికి తొంభై శాతం అనస్తీషియా సురక్షితం,కానీ ముందుగానే ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కొద్దిగా ప్రమాద కరము, ఇది ఎంతవరకు అనేది మీకు అనస్తీషియాలజిస్ట్ ముందుగానే వివరిస్తారు.
3)అనస్తీషియా నుంచి బయటకు రావడం చాలా కష్టము, ఇది కూడా అపోహ మాత్రమే , అనస్తీషియాఇచ్చిన పిదప మీరు స్పృహ కోల్పోయినా తరువాత మీకు మందులు ఇచ్చి మళ్ళీ మీరు స్పృహ లో కి వచ్చేటట్లు తప్పక చేస్తారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పద్మ, అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్లు, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్, యూజీ,పిజి వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.



## దేశం గర్వించదగ్గ నాయకుడు ఎన్టీ రామారావు

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**
**-ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన**
**- ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సైనికుడిలా కృషిచేసి తెలుగోడి ఖ్యాతిని దేశం గర్వించే విధంగా చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ప్రజా సేవకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నాయుడుపేట పట్టణంలో ఏర్పాటు చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని సీఎస్ తేజ సెంటర్ వద్ద ఏర్పాటు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ సూళ్లూరుపేట పట్టణంలో 9 అడుగులు నాయుడుపేట పట్టణంలో 10 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కళామతల్లి ముద్దుబిడ్డ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజలకు సేవ చేయడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని తెలియజేశారు.రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో హక్కు చట్టం తీసుకు వచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.తమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చే విధంగా పాలన సాగిస్తున్నారని తెలియజేశారు.ఒకటిన్నర సంవత్సర కాలంలో ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం తోపాటు అభివృద్ధి,సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని కొనియాడారు. కూటమి పార్టీ నాయకుల సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.





నియోజకవర్గంలోని సూళ్లూరుపేట,నాయుడుపేట మున్సిపాలిటీల్లో రెండు కోట్ల చొప్పున నాలుగు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రతి ఇంటికి తాగునీరు అందించడం కోసం సూళ్లూరుపేట మున్సిపాలిటీకి 140 కోట్ల రూపాయలు, నాయుడుపేట మున్సిపాలిటీకి 210 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, త్వరలో పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగు నీరు అందిస్తామని తెలియజేశారు.నాయుడుపేట పట్టణంలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 18 కోట్ల రూపాయలు, సూళ్లూరుపేట మున్సిపాలిటీలో డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు 16 కోట్లరూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ,అభివృద్ధి పథకాలను కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్, ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు,సంచి కృష్ణయ్య, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కె అశోక్ రెడ్డి,కె. గోపాలకృష్ణ,పోట్లపూడి రాజేష్,కరీంబాయి చెంచయ్య, అవధానం సుధీర్,పలుకూరు ముత్యాలయ్య,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, చెందేటి సుజాత,తుపాకుల కన్నమ్మ,చేవూరు చెంగయ్య, గుంటూరు లక్ష్మయ్య,బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్, మొండెం బాబు, తేదేపా నాయకురాలు బందిలి లక్ష్మి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, గురువారం తిరుపతి ట్రాఫిక్ పోలీస్ వారు విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం అగ్నిమాపక కేంద్ర వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధారణ ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం వాటి పాటింపు అవసరం, జీబ్రా లైన్ వద్ద పాదచారుల ప్రాధాన్యత, అలాగే ట్రాఫిక్ నియంత్రణ విధానాల గురించి





విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించడమైనది. విద్యార్థులు రహదారిపై ప్రయాణించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు ఎదురయ్యే ప్రమాదాలు జరిమానాల గురించి కూడా అవగాహన ఇచ్చారు.సురక్షిత ప్రయాణం కోసం "హెల్మెట్ %-% ప్రాణ రక్షక కవచం" అనే సందేశాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సంజీవకుమార్ పి. విజయలక్ష్మి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారమ్మ పేటలో ఉచిత వైద్య శిబిరం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని బంగారమ్మ పేట గ్రామ పంచాయతీ నందు నెల్లూరు లో ప్రముఖ ఆసుపత్రి నారాయణ జనరల్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు ఎవరైన కంటి సమస్యలు,మోకాళ్ళ సమస్యలు,గుండె సమస్యలుతో బాధపడుతున్న వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా టెస్ట్ లు నిర్వహించి ఎవరికైన ఆపరేషన్ అవసరమైతే ఉచితంగా నారాయణ ఆసుపత్రి వారు చేయించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ పిఆర్వో నందకిషోర్, డాక్టర్ నివిత, డాక్టర్ ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

